ప్రజాశక్తి

మంగళవారం 4 మార్చి 2025 8 పేజీలు

గుంటూరు పల్నాడు

కొనసాగుతున్న పట్టభద్రుల ఓట్ల లెక్కింపు

- ఆలపాటి రాజేంద్రప్రసాద్‌కు ఆధిక్యం
- నేటి ఉదయానికి తుది ఫలితం వచ్చే అవకాశం
- 25 మంది అభ్యర్థుల్లో కనీస ఓట్లు దక్కించుకోని 23 మంది

ప్రజాశక్తి-గుంటూరు జిల్లాప్రతినిధి

ఉమ్మడి కృష్ణా-గుంటూరు జిల్లాల పట్టభద్రులు నియోజకవర్గం ఎమ్మెల్సీ ఎన్నికల్లో భాగంగా గత గురువారం నిర్వహించిన పోలింగ్‌లో నమోదైన ఓట్ల లెక్కింపు గుంటూరులోని ఎసి కళాశాలలో సోమవారం ప్రారంభమైంది. మొత్తం 9 రౌండ్లలో ఓట్ల లెక్కింపు చేపట్టగా రాత్రి 10.30 గంటలకు నాలుగు రౌండ్ల లెక్కింపు పూర్తయింది. టిడిపి అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద ఆధిక్యతతో కొనసాగుతున్నారు. తన సమీప ప్రత్యర్థి అయిన పిడిఎఫ్ అభ్యర్థి కెఎస్ లక్ష్మణరావుపై రాజేంద్రప్రసాద్ 38,491 ఓట్ల ఆధిక్యతతో గెలుపు దిశగా పయనిస్తున్నారు. మొదటి రౌండ్ నుంచి ఆలపాటి తన ఆధిక్యతను చాటుకుంటున్నారు. నాలుగు రౌండ్ల ఓట్ల లెక్కింపు పూర్తయ్యేసరికి ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ 38,491 ఓట్ల ఆధిక్యత సాధించారు. నాలుగు రౌండ్ల లెక్కింపు పూర్తయ్యేసరికి 67,679 ఓట్లు రాగా పిడిఎఫ్ అభ్యర్థి లక్ష్మణరావుకు 29,188 ఓట్లు వచ్చాయి. ఒక్కో రౌండ్‌లో 28 టేబుల్స్‌కు 28 వేల ఓట్ల చొప్పున లెక్కిస్తున్నారు. మంగళవారం ఉదయం వరకు ఓట్ల లెక్కింపు కొనసాగుతోంది. ప్రతి రౌండ్‌లో సగటున 10 శాతం ఓట్లు చెల్లకుండా పోయాయి. నాలుగు రౌండ్లలో ఓటు సరిగా వేయని 12,088 ఓట్లు చెల్లలేదు. నాలుగు రౌండ్లలో 1,12,297 ఓట్ల లెక్కించారు.

ఉదయం నుంచి రాత్రి వరకు లెక్కింపు ప్రక్రియ కొనసాగుతోంది. తొలుత ఎన్నికల రిటర్నింగ్ అధికారి అయిన గుంటూరు జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి, ఎన్నికల పరిశీలకులు వి.కరుణ పర్యవేక్షణలో బ్యాలెట్ బాక్సులను తెరిచారు. మొత్తం ఓట్లను 50 చొప్పున కట్టలుగా కట్టి తరువాత లెక్కింపు ప్రారంభించారు. మొత్తంగా టిడిపి, పిడిఎఫ్ అభ్యర్థులకు తప్ప మిగతా అభ్యర్థులెవరికీ నాలుగు రౌండ్లలో కలిపి కనీసం వెయ్యి ఓట్లు కూడా రాలేదు. మొత్తం 2,41,502 ఓట్లు పోలయినట్లు ప్రకటించిన అధికారులు నిబంధనలు ప్రకారం 50 శాతం కంటే ఒక్క ఓటు అదనంగా వచ్చే వరకు విజేతను ప్రకటించే అవకాశం లేదు. 1,20,752 ఓట్లు వస్తే మొదటి ప్రాధాన్యతతో గెలుపొందినట్టు ప్రకటిస్తారు.

రౌండ్ల వారీగా టిడిపి, పిడిఎఫ్, ఇతర అభ్యర్థులకు వచ్చిన ఓట్లు

లెక్కింపు రౌండ్	టిడిపి	పిడిఎఫ్	చెల్లనివి	లెక్కించినవి	ఇతరులు
మొదటి రౌండ్	17,194	7214	3070	28,312	834
రెండో రౌండ్	17,527	6742	3005	28000	726
మూడో రౌండ్	16,722	7404	2978	27993	889
నాల్గో రౌండ్	16,236	7828	3035	27992	893



గుంటూరులోని జిల్లా కోర్టుకు పోసాని కృష్ణమురళిని తీసుకువచ్చిన పోలీసులు

గుంటూరు జిల్లా జైలుకు పోసాని కృష్ణమురళి

- చంద్రబాబు, పవన్ కల్యాణ్‌పై వ్యాఖ్యలపై కేసు
- రిమాండ్ విధించిన నరసరావుపేట కోర్టు

వార్త మెయిన్‌లో

ఉపాధిపనిలో మృతి చెందిన కూలీలు సాంబశివరావు, శివమ్మ కుటుంబాలకు

రూ.25 లక్షల చొప్పన పరిహారమివ్వాలి

వ్యవసాయ కార్మిక, రైతు సంఘాల డిమాండ్ - మృతుల కుటుంబాలకు పరామర్శ

5లో

రంజాన్ సమయాలు

ఇఫ్తార్ : 6.21 (మంగళవారం - సాయంత్రం)

సహర్ : 5.07 (బుధవారం - ఉదయం)

కంటిలో నీరు.. చేతిలో పుస్తకం..

- అమ్మమ్మ మృతదేహం పక్కనే కూర్చుని మనవరాలు చదువు
- గుండె నిండా వేదనతో ఇంటర్ పరీక్షకు

పే-2

మృతదేహం పక్కనే కూర్చుని పరీక్షకు సిద్ధమవుతున్న విద్యార్థిని హేమలత

లొంగిపోయినంత మాత్రాన వదిలిపెట్టం

సాయిసాధన చిట్‌ఫండ్ బాధితులకు సిఎం చంద్రబాబు హామీ

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

తమకు న్యాయం చేయాలని కోరుతూ సాయిసాధన చిట్ ఫండ్ బాధితులు నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు ఆధ్వర్యంలో సిఎం చంద్రబాబును సోమవారం కలిశారు. మంత్రి లోకేష్‌ను కలిసేందుకు బాధితులు వెళ్లగా ఆయన అందుబాటులో లేకపోవడంతో బాధితులు అక్కడే వేచి ఉండగా అటుగా వెళ్తున్న సిఎం చంద్రబాబు గమనించి తన కాన్వాయ్‌ను ఆపి బాధితులతో 10 నిముషాలపాటు మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. రూ.250 కోట్లకు పైగా మోసపోయినట్లు 500 మందికి పైగా బాధితులం ఉన్నట్లు వారు సిఎం వద్ద వాపోయారు. 40 రోజుల క్రితమే కోర్టులో లొంగిపోయిన చిట్‌ఫండ్ యజమానిని పూర్తి స్థాయిలో విచారణ చేసి

2లో

ఎమ్మెల్యేతో కలిసి సిఎం చంద్రబాబుకు సమస్యను చెబుతున్న బాధితులు

ఇంటర్ పరీక్షలకు 98.50 శాతం హాజరు

ప్రజాశక్తి - గుంటూరు

ఇంటర్ ద్వితీయ సంవత్సరం పరీక్షలు సోమవారం ప్రారంభమయ్యాయి. మొదటిరోజు నిర్వహించిన సెకండ్ లాంగ్వేజ్ పేపర్‌కు 98.50 శాతం హాజరు నమోదైంది. గుంటూరు జిల్లా మొత్తం 29,710 మంది విద్యార్థులకు గాను 29,265 మంది విద్యార్థులు హాజరవగా 445 మంది గర్హాజరయ్యారు. ఎక్కడా అవంచనీయ ఘటనలు చోటుచేసుకోలేదని ఇంటర్ బోర్డు అధికారులు తెలిపారు.

లొంగిపోయినంత మాత్రాన వదిలిపెట్టం

(మొదటి పేజీ తరువాయి)

న్యాయం చేయాలని కోరారు. సిఎం స్పందిస్తూ ప్రజలను మోసం చేసిన వాళ్లు కోర్టులో లొంగిపోతే వదిలేస్తామని అనుకోవడం భ్రమని, బాధితులకు న్యాయం చేసి ఆదుకునేలా చర్యలు చేపడతామని హామీనిచ్చారు.

నిందితుల ఆస్తుల వివరాలు సేకరణలో సిట్

సాయి సాధన చిట్ ఫండ్ మోసాల కేసులో ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) వేగం పెంచింది. ఖాతాదారులతో పాటు మరికొందరి నుండి చిట్ ఫండ్ ఎమ్‌డి పాలడుగు పుల్లారావు సుమారు రూ.100 కోట్లకు పైగా తీసుకుని ఉడాయించడంతో కేసు నమోదైంది. మంత్రి గొట్టిపాటి రవికుమార్, హోం మంత్రి అనిత, ఎంపి శ్రీకృష్ణ దేవరాయలు, ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు, గుంటూరు రేంజి ఐజిని బాధితులు కలిసి తమకు న్యాయం చేయాలని కోరారు. ప్రభుత్వం స్పందించి బాపట్ల ఎస్.పి తుషార్ డూడి పర్యవేక్షణాధికారిగా సిట్‌ను నియమించింది. విచారణలో భాగంగా సిట్ తొలుత సాయిసాధన చిట్స్ రికార్డులు, పుల్లారావు, అతని కుటుంబ సభ్యుల పేర్లతో ఉన్న ఆస్తుల వివరాలు సేకరించినట్లు తెలిసింది. గుంటూరు నగరంలోని సీఐడీ కార్యాలయానికి బాధితులను పిలిపించి, విచారణ చేస్తున్నారు. పుల్లారావుకు రూ.కోట్ల అప్పు ఇచ్చామని చెబుతున్న పలువురు ప్రముఖులు సిట్ బృందం విచారణకు వెళ్లనట్లు సమాచారం. ఖాతాదారులకు చిట్ ఫండ్ సంస్థలోని ఎంత మొత్తం మోసం చేసిందనే విషయం సిట్ ఇప్పటికే తేల్చినట్టు సమాచారం. దాదాపు రూ.50 కోట్లు చిట్‌ల రూపంలో సభ్యులు సంస్థకు కట్టినట్లు నిర్ధారించారు. పుల్లారావు ఆస్తుల విలువ రూ.20 కోట్లు ఉండవచ్చని అంచనాకు వచ్చినట్లు తెలిసింది. ఆస్తులు, అప్పులకు భారీగా తేడా ఉండటంతో ఇతర ప్రాంతాలలో పుల్లారావు, ఆయన కుటుంబ సభ్యులకు ఏమైనా ఆస్తులు ఉన్నాయా? అని విచారణ చేస్తున్నారు. పుల్లారావు అప్పులు రూ.92 కోట్లు అంటూ 15 రోజుల కిందట సోషల్ మీడియాలో ఓ జాబితా వచ్చింది. పుల్లారావు కుటుంబ సభ్యులు భారీగా బంగారు ఆభరణాలు కొనుగోలు చేసినట్టు బాధితులు ఆరోపిస్తున్నారు. సిట్ బృందం ఈ విషయాన్ని కూడా పరిగణనలోకి తీసుకోవాలని బాధితులు కోరుతున్నారు. మరోవైపు పుల్లారావు, మరో వ్యాపారి గుండా సాంబశివరావు భాగస్వాములుగా ఉన్న విజయలక్ష్మి టౌన్‌షిప్ కేసు వ్యవహారం కొలిక్కి రాలేదు. ప్రధాన నిందితులుగా ఉన్న వీరిద్దరు కోర్టులో లొంగిపోయి గుంటూరు జిల్లా జైలులో ఉన్నారు. గుంటూరులోని పట్టాభిపురం పోలీసుస్టేషన్‌లో ఈ కేసు నమోదవగా కేసు దర్యాప్తు మందగమనంపై బాధితుల నుండి విమర్శలు వస్తున్నాయి.

ప్రభుత్వంపై విశ్వాసంతోనే విజయం : ఆలపాటి

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

టిడిపి అభ్యర్థి ఆలపాటి ఎమ్మెల్సీ ఎన్నికల్లో తాను విజయం సాధిస్తానని మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ ధీమా వ్యక్తం చేశారు. పోలింగ్ చాలా సజావుగా సాగిందని ప్రభుత్వంపై ప్రజల్లో ఉన్న నమ్మకం విశ్వాసం వల్ల తాను విజయం సాధిస్తానన్నారు. గతంలో తాను ఒక నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహించానని ఎమ్మెల్సీగా 33 నియోజక వర్గాలకు ప్రాతినిధ్యం వహించే అదష్టం దక్కిందన్నారు. సిఎం చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ ఓటింగ్ లో పాల్గొనడం ఓటర్లలో స్ఫూర్తి నింపిందన్నారు. కూటమి ప్రభుత్వం పై ప్రజల్లో ఉన్న విశ్వాసం, నమ్మకం తన గెలుపు నకు కారణమన్నారు. ఏపిపిఎస్సీ ఎగ్జామ్ పోస్ట్ పోన్ చేస్తామని చేయలేదంటూ దుష్ప్రచారం చేశారు. టిడిపిపై నిత్యం దుష్ప్రచారం చేసే వారు ప్రతిపక్ష హెూదా కూడా లేకుండా ఓడిపోయారన్నారు. ప్రగతికి, అభివద్ధికి ఓటు వేయండి అని చెప్పామని తమను నమ్మి భారీ ఆధిక్యతతో గెలిపించారని తెలిపారు. నా విజయానికి కషి చేసిన అందరికి ధన్యవాదాలు తెలిపారు.

ఉమ్మడి కృష్ణా-గుంటూరు జిల్లాల పట్టభద్రులు నియోజకవర్గం ఎమ్మెల్సీ ఎన్నికల ఓట్ల లెక్కింపులో భాగంగా గుంటూరు ఏసీ కాలేజీలోని లెక్కింపు కేంద్రంలో ప్రక్రియను పరిశీలిస్తున్న అబ్జర్వర్ వి.కరుణ, రిటర్నింగ్ అధికారి అయిన గుంటూరు జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి, ఇతర తదితరులు

కంటిలో నీరు.. చేతిలో పుస్తకం..

- అమ్మమ్మ మృతదేహం పక్కనే కూర్చుని మనవరాలి చదువు
- గుండె నిండా వేదనతో ఇంటర్ పరీక్షకు

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

చిన్నతనం నుంచి ఆలనా పాలన చూసిన అమ్మమ్మ అనారోగ్యంతో మృతి చెందినది. అయినా గుండె ధైర్యాన్ని కోల్పోని ఆ మనువరాలు ఆ బాధను భరిస్తూనే ఇంటర్ ద్వితీయ సంవత్సరం పరీక్షకు హాజరైన సంఘటన సత్తెనపల్లి మండలం లక్కరాజు గార్లపాడులో సోమవారం చోటు చేసుకుంది. తల్లీతండ్రి మరణించిన నాటినుండి అన్ని తానై మనవరాలిని పెంచిన అమ్మమ్మ మృతి చెందడంతో కన్నీరు మున్నీరుగా విలపించింది. గ్రామానికి చెందిన బిట్రా సీతమ్మ శివన్నారాయణ దంపతులకు ఇద్దరు కుమార్తెలు. పెద్ద కుమార్తె వెంకట శివలక్ష్మిని మార్టూరు మండలం వలపర్లకు చెందిన పూర్ణచంద్రరావుతో వివాహం జరిపించారు. వీరికి కుమార్తె హేమలత, కుమారుడు శశి కుమార్ జన్మించారు. హేమలతకు ఐదు నెలలు ఉన్నప్పుడు సుమారు 17 ఏళ్ల క్రితం అనారోగ్యంతో తల్లి మరణించింది. తల్లి మరణించడంతో నాయనమ్మ పాలకు బదులు హేమలతకు గంజి తాపించారు. ఇది చూసిన అమ్మమ్మ బిట్ర సీతమ్మ ఐదు నెలల పాపను లక్కరాజుగార్లపాడు తెచ్చారు. అప్పటినుండి మనవరాలు ఆలనా పాలన చూస్తూ పెంచి పెద్ద చేసి చదివిస్తున్నారు. రెండేళ్ల క్రితం హేమలత తండ్రి కూడా మరణించాడు. ప్రస్తుతం హేమలత ప్రగతి జూనియర్ కళాశాలలో ఇంటర్ రెండవ సంవత్సరం చదువుతుండగా కన్నతల్లిలా ఆలనా పాలన చూసిన అమ్మమ్మ బ్రెయిన్ స్ట్రోక్‌తో మరణించింది. తాత శివన్నారాయణ అయోమయంగా ఉంటాడు. వారికి ఉంటానికి ఇల్లు కూడా లేదు. హేమలత అమ్మమ్మ మృతదేహం వద్ద రోదిస్తూ పరీక్షకు ప్రిపేర్ అయ్యింది. కన్నీరు పెట్టుకుంటూనే ఇంటర్ పరీక్షకు హాజరైన హేమలతకు పెద్ద కష్టం వచ్చిపడిందని, ఆమె తదనంతరం చదువును కొనసాగించడానికి దాతలు సహాయం చేయాలని స్థానికులు కోరుతున్నారు.

కొండవీడు ఇఎన్‌టి హాస్పిటల్ వైద్య శిబిరానికి విశేష స్పందన

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

ప్రపంచ వినికిడి దినోత్సవం సందర్భంగా నరసరావుపేట పట్టణం గుంటూరు రోడ్డులోని కొండవీడు ఇఎన్‌టి హాస్పిటల్‌లో సోమవారం యాంప్లిఫోన్ సంస్థ సహకారంతో ఉచిత వినికిడి పరీక్షల వైద్య శిబిరం నిర్వహించినట్లు హాస్పిటల్ అధినేత డాక్టర్ కంజుల జగన్మోహనరెడ్డి తెలిపారు. అప్పుడే పుట్టిన బిడ్డ నుండి ఐదేళ్ల లోపు పిల్లలకు, 60 ఏళ్లు పైబడిన వారికి ఉచితంగా వినికిడి వైద్య పరీక్షలు నిర్వహించారు. శిబిరంలో సుమారు 60 మందికి వైద్యసేవలు అందించడంతోపాటు అవసరమైన వారికి 30 శాతం రాయితీపై హియరింగ్ ఎయిడ్ మిషన్లను అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ జగన్మోహనరెడ్డి మాట్లాడుతూ తమ హాస్పిటల్లో నిర్వహించిన వినికిడి ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించిందన్నారు. వినికిడి సంబంధిత అంశాలపై ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. పుట్టిన వెంటనే పిల్లలకు వినికిడి పరీక్షలు చేయించడం ద్వారా లోపం ఉంటే గుర్తించి చికిత్స అందించొచ్చని చెప్పారు. జాతీయ పర్వదినాల సందర్భంగా ఏడాదికి మూడుసార్లు చొప్పున తమ హాస్పిటల్ ఆధ్వర్యంలో 25 ఏళ్ల నుంచి ఉచిత వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నామన్నారు. కార్యక్రమంలో డాక్టర్ కంజుల శ్రీవర్షిణి, డాక్టర్ విష్ణురాజ్, సిబ్బంది మస్తాన్‌రెడ్డి, మహేష్, అశోక్, స్వామి, యాంప్లిఫోన్ మేనేజర్ కోటేశ్వరరావు పాల్గొన్నారు.

తూకంలో వ్యాపారి మోసం

ప్రతి 10 కిలోకు ఒకటిరెండు కిలోల వ్యత్యాసం - పొగాకు రైతుల ఫిర్యాదుతో అధికారుల తనిఖీ - అపరాధ రుసుం విధింపు

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

మండలంలోని కట్టవారిపాలెంలో పొగాకు రైతుల వద్ద నుండి కమీషన్ ఏజెంట్లు పొగాకు కొనుగోలు చేస్తుండగా ఈ సందర్భంగా కాటాల్లో మోసాలకు పాల్పడుతున్నారు. ప్రతి 10 కిలోలకు ఒకటి రెండు కిలోల వ్యత్యాసం చూపించే విధంగా రిమోట్ కంట్రోల్‌తో ఆపరేట్ చేస్తూ రైతులను ఫిరంగిపురం మండలం తక్కెళ్లపాడుకు చెందిన వ్యాపారి మోసం చేస్తున్నాడు. ఇది గమనించిన రైతులు సత్తెనపల్లి తూనికల కొలతల శాఖ ఇన్‌స్పెక్టర్ అధికారి జాన్‌సైదాకు సోమవారం ఫిర్యాదు చేశారు. దీంతో వ్యాపారి నరసింహారెడ్డి వద్ద ఉన్న కాటాలను అధికారులు ఆకస్మికంగా తనిఖీ చేయడంతో కమీషన్ ఏజెంట్ల గుట్టురట్టయింది. వ్యాపారి వద్ద కాటాను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. అతనిపై అపరాధ రుసుం విధిస్తామని సిఐ జాన్‌సైదా తెలిపారు.

కాటాలో అమర్చిన ఎలక్ట్రానిక్ పరికరాన్ని చూపుతున్న అధికారులు

వర్సిటీ ఆధ్వర్యంలో యూత్‌పార్లమెంట్ పోటీలు

ప్రజాశక్తి - ఎఎన్‌యు : యువత యూత్ పార్లమెంట్ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని ఆచార్య నాగార్జున యూనివర్శిటీ విసి కె గంగాధరరావు తెలిపారు. ఈ సందర్భంగా సోమవారం జిల్లా స్థాయి యూత్ పార్లమెంట్ కార్యక్రమ పోస్టర్‌ను ఆవిష్కరించారు. అనంతరం ఆయన ప్రసంగించారు. భారతదేశ అభివృద్ధి లో యువత బాగస్వామ్యం కావాలని, యువత మేధాశక్తి ని ఉపయోగించి ప్రపంచం లో కెల్లా మన దేశాన్ని ప్రథమ స్థానంలో ఉండే విధంగా చేయాలని, ఈ ఈ యూత్ పార్లమెంట్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఎన్ఎస్ఎస్ కో ఆర్డినేటర్ ఆచార్య డి దివ్య తేజోమూర్తి మాట్లాడుతూ జిల్లా స్థాయి నోడల్ అధికారిగా జాతీయ సేవా పథకం జిల్లా కార్యక్రమ నిర్వహణ అధికారిడాక్టర్ జె వి సుధీర్ కుమార్, నెహ్రూ యువ కేంద్రం జిల్లా యూత్ అధికారి కిరణ్మయి దేవిరెడ్డిని ప్రభుత్వం నియమించినట్లు చెప్పారు. గుంటూరు, బాపట్ల, పల్నాడు, కృష్ణా, యన్‌టిఆర్ జిల్లాల నుండి 18 సంవత్సరాల నుండి 25 సంవత్సరాల వయస్సు కలిగిన వారు ఎవరైనా ఈ యూత్ పార్లమెంట్ పోటీలలో పాల్గొనవచ్చని, ముందుగా ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా మై భారత్ పోర్టల్ లో రిజిస్ట్రేషన్ చేసుకొని తరువాత ఒక్క నిమిషం నిడివి కలిగిన "వాట్ డస్ వికెసిత్ భారత్ మీన్ టూ యూ "అనే అంశం పైన వీడియో చేసి మార్చి 9వ లేదీలోపు మై భారత్ పోర్టల్‌లో అప్లోడ్ చేయాలని తెలియచేశారు. తరువాత స్క్రీనింగ్ చేసి జిల్లా స్థాయిలో ఎంపిక జరుగుతుందని, ఈ గొప్ప అవకాశాన్ని యువత అందరూ తప్పనిసరిగా వినియోగించుకోవాలని కోరారు. కార్యక్రమంలో రెక్టర్ ఆచార్య కె రత్న షీలా మణి, రిజిస్టర్ ఆచార్య జి సింహా చలం, ఓఎస్‌డి ఆచార్య ఆర్ వి యస్ యస్ యన్ రవి కుమార్ పాల్గొన్నారు.

మహారాజశ్రీ గౌరవనీయులైన సివిల్ జడ్జి
(జూనియర్ డివిజన్) సత్తెనపల్లి
ఐ.ఏ.నెం. 256/24 ఇన్ ఓ.యస్.నెం. 189/2014
బిట్వీన్ :
దొడ్ల ఉమామహేశ్వరరావు .... పిటీషనర్/ ప్లెయింటిఫ్
మరియు
దొడ్ల సత్యనారాయణ & వగైరాలు
..... రెస్పాండెంట్స్/డిఫెండెంట్స్
బండారు రామకృష్ణ, తండ్రి వెంకటరావు, వయస్సు 53 సం॥లు, నరసింహస్వామి గుడి దగ్గర క్రోసూరు పోస్టు, మరియు మండలం, పల్నాడు జిల్లా.
పై నెంబరు గల ఐ.ఏ. 256/24 ఇన్ ఓ.యస్. 189/2014 అను నెంబరు గల పిటీషన్లో మిమ్ములను 8వ రెస్పాండెంట్గా చేర్చుమని పై తెల్పిన పిటీషనర్ పై తెల్పిన శ్రీ కోర్టువారు ఎదుట పై తెల్పిన పిటీషన్ ను ఫైలు చేసియున్నారు. ఈ పిటీషన్లో మీకు ఎన్ని పర్యాయములు పైతెల్పిన పిటీషన్ నోటీసులు పంపించిననూ మీరు నోటీసులు తీసుకోనందు వలన శ్రీ కోర్టువారు పేపరు ప్రకటన ద్వారా పై విషయం గురించి మీకు తెలియజేయమని ఆర్డరు వేసియున్నందున ఈ ప్రకటన ద్వారా మీకు తెలియపరచడమైనది. పై తెల్పిన నెంబరు గల పిటీషన్ లో మీ యొక్క హాజరు కొరకు ది. 14-3-2025 వాయిదా వున్నది. సదరు వాయిదా రోజు ఉదయం 10.30 గంటలకు పై తెల్పిన శ్రీ కోర్టువారు ఎదుట మీరు స్వయముగా గానీ, ప్లీడరుగారి ద్వారా గానీ మీరు హాజరై మీ యొక్క ఆక్షేపణలు తెలుపుకొనవలెను. అట్లుగాని యెడల మీ పరోక్షంగా పైపిటిషన్‌ను శ్రీ కోర్టువారు తీర్మానించెదరు.
(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల మేరకు)
వాయిదాతేది : 14-3-2025
జి.వెంకట శివ
అడ్వకేట్, సత్తెనపల్లి.

ఇరు కుటుంబాల పరస్పర దాడులు

నలుగురికి గాయాలు

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

పాత కక్షల నేపథ్యంలో రెండు కుటుంబాల మధ్య జరిగిన ఘర్షణలో ఇరుపక్షాలు ఒకరిపై ఒకరు దాడులు చేసుకున్నారు. ఈ సంఘటన సత్తెనపల్లి మండలం కట్టమూరు గ్రామంలో సోమవారం రాత్రి చోటుచేసుకుంది. ఈ దాడిలో ఇద్దరు తీవ్ర గాయాలు, ఒక వ్యక్తికి, మహిళకు స్వల్ప గాయాలయ్యాయి. ఎస్సీ కాలనీకి చెందిన తేళ్లూరి దేవకుమార్ తేళ్లూరి సుందర్ రావు,కందుకూరి సాయి కందుకూరి పుల్లమ్మ లు గాయపడ్డారు. క్షతగాత్రులు సత్తెనపల్లి ఏరియా ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఇద్దరు పరిస్థితి విషమంగా ఉండటంతో ప్రాథమిక చికిత్స అనంతరం మెరుగైన చికిత్స కోసం గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. సత్తెనపల్లి రూరల్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

చికిత్స పొందుతున్న క్షతగాత్రులు

IN THE COURT OF THE PRINCIPLE SENIOR CIVIL JUDGE COURT, NARASARAOPET
O.S.No 45/2019

Between:
Addanki Govindamma and others ...Petitioner / Plaintiff
and
Valisetti. Jagannamdham (died) and others .... Defendant / Respondents

(D3) పసుపులేటి వెంకట మహాలక్ష్మమ్మ W/O జోజయ్య D/O వలిశెట్టి. జగన్నాథం. వయస్సు 40 సం॥, గృహిణి పిల్లుట్ల గ్రామం, మాచవరం మండలం పల్నాడుజిల్లా.
(D4) అందుగుల నాగమణి w/o వెంకయ్య వయసు (39) నెహ్రూ నగర్, బోటు మీద, మాచర్ల పట్టణం & మండలం పల్నాడు జిల్లా.

పై నెంబర్ O.S.నెంబర్ 45/2019 అద్దంకి గోవిందమ్మ అను నేను దావా దాఖలు చేసుకొని యున్నాను. సదరు దావా నందు శ్రీయుత కోర్టు వారి ద్వారా D3 అయిన పసుపులేటి వెంకట మహాలక్ష్మమ్మ కు, D4 అయిన అందుగుల నాగమణికి పలుమార్లు శ్రీయుత కోర్టు వారి ద్వారా సమన్లు జారీ చేసినచో వారు తీసుకొని యెడల శ్రీయుత కోర్టు వారు పేపరు ప్రకటన ద్వారా సబ్స్టిట్యూట్ సర్వీసు ద్వారా మీకు తెలియపరచడమైనది ఏమనగా పై నెంబర్ O.S 45/2019 నందు 24-03-2025. తేదీన ఉదయం 10.30 ని॥ కు పై కోర్టు వారి ఎదుట హాజరై మీరు కానీ, మీ తరపు వకీలు ద్వారా మీకు గల ఆక్షేపణలు కోర్టు వారి ఎదుట తెలుపగలరు. లేని యెడల మీకు పరోక్షంగా తీర్మానించ బడునని శ్రీయుత కోర్టువారి ద్వారా పేపరు ప్రకటన వేయడమయినది.

కోర్టువారి ఉత్తర్వులు ప్రకారం

వాయిదా తేదీ ది.24-03-2025. ఇట్లు,
ఎం. రవికాంత్,
పి.చక్రపాణి
అడ్వకేట్, నరసరావుపేట

CHANGE OF NAME

I, Kodari Rajeswari W/o Kondalu, resident of D.No.11-7-6/30, Navodaya Nagar, Narasarao pet, Palnadu District, AP-522601, my Passport bearing No. **C1295663.** But My husband pass-port bearing No C1312354 shows my surname's spelling wrongly as "Kodhari" but my name Kodari Rajeswari shows correct surname as "Kodari". Kodari is the correct spelling to our family.

దావా సమన్లు
మహారాజశ్రీ గుంటూరు 1వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టులో
ఓ.యస్.నెం.474/2018

బిట్వీన్:
తాటికొండ రామ మోహన్ రావు .....వాది
మరియు
తాటికొండ కాశీ విశ్వనాథం వగైరాలు....ప్రతివాదులు
టు,
10వ ప్రతివాది: యాదాల కుందన అనూష,భర్త.సతీష్, నివాసం:ఎ106, SSFELICITY హెూమ్స్, బొనేవెల్ రోడ్, నల్లూయ్ హాళ్లీ,వైట్ ఫీల్డ్, బెంగళూరు-560066

పై నెంబరు దావాలో 10వ ప్రతివాది అయిన మీకు శ్రీకోర్టువారి ద్వారా సమన్లు పంపిచినను మీకు ముట్టనందున శ్రీకోర్టువారు మీకు Substitute Service ద్వారా పేపరులో ప్రకటన ద్వారా తెలియ జేయమని ఆర్డరు వేస్తూ ది.07-03-2025కి వాయిదా వేసినారు.కావున వాయిదా రోజు ఉ. గం.10.30 ని.లకు పై తెలిపిన కోర్టునకు మీరు స్వయంగా కానీ,మీ అడ్వకేటు ద్వారా గాని హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేనిచో శ్రీకోర్టు వారిచే దావా మీపరోక్షముగా విచారించి తీర్మానించబడును.

(శ్రీకోర్టువారిఉత్తర్వులప్రకారము)

వాయిదాతేది:07-03-2025

కోటంరాజు శేషచంద్రమౌళీశ్వరరావు,
వాది తరపు న్యాయవాది,
లాలుపురం రోడ్,
చుట్టుగుంట,గుంటూరు,

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయునది ఏమనగా మా క్లయింట్ గుంటూరు జిల్లా, మంగళగిరి మండలం, రత్నాల చెరువు నివాసి అయిన ఇమంది రోహిత్ కుమార్ S/o ఇమంది తవిటయ్య, డోర్ నెం. 11-1271, వయస్సు 36 సం॥ రాలు గారి వల్ల సంజాయిషీ పొంది ఇందువెంట యావన్మందికి తెలియజేయునది ఏమనగా.

నా క్లయింటు అయిన ఇమంది రోహిత్ కుమార్ గారు గుంటూరు జిల్లా, మంగళగిరి మున్సిపల్ వార్డ్, కాపురస్తురాలైన జొన్నాదుల నాగేశ్వరరావు గారి భార్య జొన్నాదుల పద్మావతి మరియు గుంటూరు జిల్లా, మంగళగిరి మున్సిపల్ మెయిన్ బజార్ డోర్ నెం. 2-39 కాపురస్తురాలైన ఫణిదపు లోకేశ్వర్‌రావు గారి భార్య ఫణిదపు పార్వతి గార్లు కలిసి విక్రయించి ఇచ్చిన స్థిరాస్తి ఇప్పటంరోడ్డులో గ్రీన్ ఫీల్డ్ యూనిట్, ఫ్లాట్ నెం: 23 ఖాళీ నివేశన ప్లాట్ స్థలమును ది. 17-02-2025 సం॥లో క్రయం పొంది మంగళగిరి సబ్ రిజిస్టర్ వారి ఆఫీసు లో రిజిస్ట్రేషన్ చేసికొని ఉన్నారు. సదరు దస్తావేజు నెంబర్: 4609/2025 అయిఉన్నాది. సదరు రిజిస్ట్రేషన్ కాలం నందు విక్రయించిన స్థలము యొక్క లింకు డాక్యుమెంట్స్ అయిన ద. నెం. 4959/1999 మరియు 960/2004 దస్తావేజులు వారి వద్ద నుండి ఎక్కడో పోయినవి అని తెలిపి ఉన్నారు. కావున సదరు పోయిన డాక్యుమెంట్స్ పై ఏవైనా లావాదేవిలు కానీ తాకట్లు కానీ ఏమైన ఉన్నచో ఈ ప్రకటన తేదీ నుండి 10 రోజులు లోపు ఎవరికైన ఎటువంటి అభ్యంతరాలు ఉన్నచో నా క్లయింట్ కు గాని నాకు గాని తెలియజేయగలరు. ఆ తదుపరి వచ్చు ఎటువంటి లావాదేవిలు, క్లైములు నా క్లయింట్ కు బద్దుదుచేయజాలగలవు .

ఇట్లు,
యం. డి. షౌకత్ హుస్సైన్, అడ్వకేట్
మంగళగిరి, గుంటూర్ జిల్లా.
సెల్: 9440207527.

ఇంటి ఒరిజినల్ దస్తావేజులు పోయినవి

పల్నాడు జిల్లా నరసరావుపేట పట్టణం, శ్రీరాంపురం,చిన్న మసీదు R/o D.No. 7-3-18రు కు చెందిన చల్లా శ్రీనివాసరాజు S/o ఆంజనేయులు అను నేను యవన్మంకి తెలిజేయునది ఏమనగా పైన తెలిపిన అడ్రస్ లో ఉన్న ఇంటికి చెందిన ఒరిజినల్ డాక్యుమెంట్ (12345/2014) మరియు లింక్ డాక్యుమెంట్ (3498/2003) లతో ది.25-02-2025 న జిరాక్స్ నిమిత్తం ఇంటి నుండి ద్విచక్ర వాహనంపై మోర్ సెంటర్ కు వెళుతుండగా మార్గం మధ్యలో ఎక్కడో పడిపోయినది.ఎవరికైనా దొరికిన యెడల పై అడ్రస్‌లో సంప్రదించగలరు.

ఫోన్ : 84999 46463

ప్రకటన

IN THE COURT OF THE PRINCIPAL JUNIOR CIVIL JUDGE COURT (JUNIOR DIVISION) AT MANGALAGIRI
O.S.NO.303/2021
IN
I.A.NO.156/2025

Between :
Kondepati Mary .... Plaintiff
And
Kattepogu Koteswara Rao and '4' Others ... Respondents

D1, D2, D3 పై నెంబర్ దావాలోని I.A.No. 156/2025 లో ORDER-9, RULE-20 ప్రకారం PETITIONER లో కోర్ట్ వారు D1, D2, D3 అయిన మీరు అనేక పర్యాయములు నోటీసు జారీ చేసినను తీసుకొనక కాలయాపన చేయుచున్నందున ఈ ప్రకటన ద్వారా పైన తెలిపిన శ్రీ కోర్ట్ వారు ఉత్తర్వులు ప్రకారం D1, D2, D3 అయిన మీరు ది. 06.03.2025 న ఉదయం 10:30 నిముషములకు హాజరు అయ్యి మీరు స్వయముగా గాని లేక మీ యొక్క లాయర్ ద్వారాగాని హాజరయ్యి మీకుగల ఆక్షేపణలు తెలుపుకోవలసిందిగా లేనియెడల మీరు పరోక్షగా విచారించి తీర్మనించబడునని ఇందుమూలంగా ఈ ప్రకటన ద్వారా మా క్లయింట్ తెలియచేయుచున్నాను.

ఇట్లు
లంకపల్లి పెద్దబుజ్జాయి B.A., L.L.B.,
ADVOCATE,
MANGALAGIRI, G.N.T (DT), A.P.,
CELL NO: 9494932386

గౌరవ ప్రిన్సిపల్ సివిల్‌జడ్జి (జూనియర్ డివిజన్) తెనాలి వారి కోర్టులో
ఇ.పి. నెం. 206/2024 ఇన్
ఓ.యస్. నెం. 646/2023

బిట్వీన్
దేశబోయిన పోతురాజు ... డిక్రీ హోల్డర్
మరియు
తుల్లిమిల్లి గోపి .... జడ్జిమెంట్ డెటార్
టు
తుల్లిమిల్లి గోపి, తండ్రి : లేటు చింతయ్య, వయస్సు 35 సం॥లు, హిందువు, వ్యవసాయం, డోర్ నెం. 62, యాదవపాలెం, అత్తోట, కొల్లిపర మండలం, గుంటూరుజిల్లా.

పైన పేర్కొన్న అమలు దావా పిటీషన్‌లో మీకు ఎన్నిసార్లు నోటీసులు పంపిననూ మీరు కావాలనే తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. గౌ॥ కోర్టు వారు దినపత్రిక ద్వారా మీకు నోటీసులు పంపవలసినదిగా ఆదేశించియున్నారు. కావున మీరు ది. 24-3-2025 తేదీన పైన పేర్కొన్న గౌ॥ న్యాయస్థానంలో హాజరై మీ యొక్క ఆక్షేపణలు తెలియజేసుకొనవలసినది. లేనిచో మీ పరోక్షములో తీర్మానం చేయబడునని ఇందుమూలంగా తెలియజేయటమైనది.

గౌ॥ కోర్టువారి ఆదేశములతో
వాయిదాతేది : 24-3-2025

నన్నపనేని మాధవరావు,
డిహెచ్ఆర్ తరపు న్యాయవాది.

గౌరవ 1వ అదనపు సివిల్‌జడ్జి (జూనియర్ డివిజన్) తెనాలి వారి కోర్టులో
ఇ.పి. నెం. 81/2022 ఇన్
ఓ.యస్. నెం. 452/2021

బిట్వీన్
మండవ లక్ష్మణరావు ... డిక్రీ హోల్డర్
మరియు
దివి సీతయ్య చౌదరి .... జడ్జిమెంట్ డెటార్
టు
దివి సీతయ్య చౌదరి, తండ్రి : రామయ్య, వయస్సు 50 సం॥లు, ఇటుకల తయారీ, డోర్ నెం. 7-2, 1వ వార్డు, తిప్పలకట్ట గ్రామం, కొల్లూరు మండలం, గుంటూరుజిల్లా.

పైన పేర్కొన్న అమలు దావా పిటీషన్‌లో మీకు ఎన్నిసార్లు నోటీసులు పంపిననూ మీరు కావాలనే తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. గౌ॥ కోర్టు వారు దినపత్రిక ద్వారా మీకు నోటీసులు పంపవలసినదిగా ఆదేశించియున్నారు. కావున మీరు ది. 18-3-2025 తేదీన పైన పేర్కొన్న గౌ॥ న్యాయస్థానంలో హాజరై మీ యొక్క ఆక్షేపణలు తెలియజేసుకొనవలసినది. లేనిచో మీ పరోక్షములో తీర్మానం చేయబడునని ఇందుమూలంగా తెలియజేయటమైనది.

గౌ॥ కోర్టువారి ఆదేశములతో
వాయిదాతేది : 18-3-2025

నన్నపనేని మాధవరావు,
డిహెచ్ఆర్ తరపు న్యాయవాది.

గౌరవ 1వ అదనపు సివిల్‌జడ్జి (జూనియర్ డివిజన్) తెనాలి వారి కోర్టులో
ఇ.పి. నెం. 149/2023 ఇన్
ఓ.యస్. నెం. 282/2022

బిట్వీన్
గుంటూరు లక్ష్మీప్రసాద్ ... డిక్రీ హోల్డర్
మరియు
దివి సీతయ్య చౌదరి .... జడ్జిమెంట్ డెటార్
టు
దివి సీతయ్య చౌదరి, తండ్రి : రామయ్య, వయస్సు 50 సం॥లు, ఇటుకల తయారీ, డోర్ నెం. 7-2, 1వ వార్డు, తిప్పలకట్ట గ్రామం, కొల్లూరు మండలం, గుంటూరుజిల్లా.

పైన పేర్కొన్న అమలు దావా పిటీషన్‌లో మీకు ఎన్నిసార్లు నోటీసులు పంపిననూ మీరు కావాలనే తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. గౌ॥ కోర్టు వారు దినపత్రిక ద్వారా మీకు నోటీసులు పంపవలసినదిగా ఆదేశించియున్నారు. కావున మీరు ది. 18-3-2025 తేదీన పైన పేర్కొన్న గౌ॥ న్యాయస్థానంలో హాజరై మీ యొక్క ఆక్షేపణలు తెలియజేసుకొనవలసినది. లేనిచో మీ పరోక్షములో తీర్మానం చేయబడునని ఇందుమూలంగా తెలియజేయటమైనది.

గౌ॥ కోర్టువారి ఆదేశములతో
వాయిదాతేది : 18-3-2025

నన్నపనేని మాధవరావు,
డిహెచ్ఆర్ తరపు న్యాయవాది.

बैंक ऑफ़ बड़ौदा Bank of Baroda **బ్యాంక్ ఆఫ్ బరోడా**

జె.కె.సి కాలేజ్ రోడ్ గుంటూరు బ్రాంచ్, డోర్ నెం. 1-2-55, గ్రౌండ్ ఫ్లోర్, భవానీస్ అపార్ట్‌మెంట్, కె.ఎల్.పి పబ్లిక్ స్కూల్ ఎదురుగా, జె.కె.సి కాలేజ్ రోడ్, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522006.
ఫోన్: 0863-2214182, mail: vjjkc@bankofbaroda.co.in

(సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క 8(6) రూలు SARFAESI చట్టం 2002 నందు నిర్ధారించిన పరిధిలో 30 రోజుల నోటీసు

బ్యాంక్ ఆఫ్ బరోడా, జె.కె.సి కాలేజ్ గుంటూరు బ్రాంచి తరపున ఈ దిగువ తెలిపిన సంబంధిత రుణఖాతాలకు సంబంధించిన ఋణగ్రహీతలు, హామీదారులు, తనఖాదారులకు మరియు చట్టబద్ధమైన వారసులకు క్రింద తెలియజేసిన మొత్తములు చెల్లించవలసినదిగా దిగువ ఇవ్వబడిన తేదీలలో జె.కె.సి కాలేజ్ గుంటూరు బ్రాంచి యొక్క అధీకృత అధికారి గారిచే డిమాండ్ నోటీసు జారీ చేసినారని మీ అందరూ గమనించగలరు. అటు తర్వాత, బ్యాంక్ ఆఫ్ బరోడా కు చెల్లించవలసిన బకాయిలకు సంబంధించి చట్టంనకు లోబడి 13(4) విభాగం నియమావళి పరిధిలో సెక్యూర్ట్ ఆస్తులను బ్యాంక్ ఆఫ్ బరోడా, జె.కె.సి కాలేజ్ గుంటూరు బ్రాంచి యొక్క అధీకృత అధికారిచే స్వాధీనత తీసుకోవడమైనది మరియు SARFAESI చట్టం పరిధిలో ప్రాంతీయ భాష మరియు ఇంగ్లీషు వార్తా పత్రికలలో ఆయా తేదీలలో సదరు స్వాధీనతా ప్రకటన కూడా ప్రచురించడమైనది.

కనుక, చట్టంనకు లోబడి మరియు అందలి రూల్సు యొక్క నియమావళి ననుసరించి, అమ్మకమునకు ముందుగా దిగువ వివరించిన సంబంధిత తేదీలలో పూర్తి బకాయి మొత్తము చెల్లించవలసినదిగా సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్సు 2002 యొక్క 8(6) నిబంధన క్రింద నేను **30 రోజుల నోటీసు** జారీ చేయుచున్నాము.

మీ అందరకు ఈ నోటీసు తేది నుండి 30 దినములలోగా దిగువ తెలిపిన పూర్తి బకాయి మొత్తమును ప్లస్ తదుపరి వడ్డీ, ఖర్చులు మరియు వ్యయాలు చెల్లించి, బ్యాంకు స్వాధీనంలో నున్న దిగువ చెప్పబడిన ఆస్తిని విడిపించుకోవలసినగిగా చిట్టచివరి అవకాశం ఇవ్వటమైనది.

అట్లు చేయుటలో విఫలమైనచో, ఏదైనా ఈ క్రింది పద్ధతి ద్వారా ఆస్తులు **"ఎక్కడ ఉంటే అక్కడ" "ఏది ఉంటే అది" "ఏలా ఉంటే అలా"** విక్రయించబడతాయి. **(ఎ)** ఇటువంటి సెక్యూర్డ్ ఆస్తులతో లావాదేవీలు చేస్తున్న వ్యక్తులు నుండి కొటేషన్లు పొందుట ద్వారా లేదా **(బి)** పబ్లిక్ నుండి టెండర్లు కోరుట ద్వారా లేదా **(సి)** ఇ-వేలం పద్ధతి ద్వారాతో
పాటు బహిరంగా వేలం నిర్వహించుట ద్వారా లేదా **(డి)** ప్రైవేటు ఒప్పందం ద్వారా.

చట్టం నందు / అములులోనున్న ఏదైనా ఇతర న్యాయ పరిధిలో బ్యాంకునకు ఎలాంటి ఇతర హక్కులకు భంగం వాటిల్లకుండా పక్షపాతం లేకుండా ఈ నోటీసు జారీ చేయటమైనది.

స్థిరాస్తి వివరములు

గంటూరు జిల్లా, నల్లపాడు యస్.డి, పేరేచర్ల గ్రామ పంచాయతీ & గ్రామం, సర్వే.నెం.431/ఏ/ఈ, మొత్తం 297.2/9 చ.గ.లలో 525 చ.అ.లలో నిర్మించిన ఆర్.సి.సి భవనం ఈ దిగువ హద్దులలో **తూర్పు:** 18 అడుగుల వెడల్పు రోడ్డు-35'-00", **దక్షిణం:** బి.నాగేశ్వరరావు ఆస్తి మరియు ఎన్.ఎస్.పి కాలనీ మొదలైనవి-90'-00", **పడమర:** ఎన్.ఎస్.పి కాలనీ-25'-00", **ఉత్తరం:** తుమ్మల శ్రీనివాసరావు గారి సి-షెడ్యూల్ ఆస్తి-88'-4". ఇది సబ్జెక్ట్ యాక్ట్/లేదా అమలులో ఉన్న ఏదైనా ఇతర చట్టం కింద బ్యాంక్‌కు లభించే ఇతర హక్కులకు ఎటువంటి పక్షపాతం లేకుండా ఉంటుంది.

రుణగ్రహీత వివరాలు: 1) శ్రీమతి తుమ్మల నాగ తనుజ, తండ్రి: శ్రీ తుమ్మల శివ గంగాధరరావు, నివాసం: డోర్ నెం.8-335, అప్పారావు వీధి, పేరేచర్ల, గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్, పిన్-522009. **2) శ్రీ తుమ్మల శివ గంగాధరరావు,** తండ్రి: అప్పారావు, నివాసం: డోర్ నెం.8-335, అప్పారావు వీధి, పేరేచర్ల, గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్, పిన్-522009. **హామీదారు: శ్రీమతి తుమ్మల సృజన,** తండ్రి: తుమ్మల శివ గంగాధరరావు, నివాసం: డోర్ నెం.8-335, అప్పారావు వీధి, పేరేచర్ల, గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్, పిన్-522009.

డిమాండ్ నోటీసు తేదీ: 02-07-2024.
స్వాధీనం నోటీసు తేదీ: 21-10-2024. ప్రచురించిన తేదీ: 24-10-2024.
రూల్ 8(6) నోటీసు తేదీ: 24-02-2025.

చెల్లించవలసిన మొత్తం: ది.02-07-2024 తేదీనాటికి రూ.25,62,881.59 (అక్షరాలా ఇరవై ఐదు లక్షల అరవై రెండు వేల ఎనిమిది వందల ఎనభై ఒక్క రూపాయల యాభై తొమ్మిది పైసలు మాత్రమే) ది.03.07.2024 నుండి చెల్లించని వడ్డీ మరియు ఇతర ఖర్చులు మొ॥.

తేది: 24-02-2025 **సం/- అధీకృత అధికారి**
ప్రదేశము: గుంటూరు **బ్యాంక్ ఆఫ్ బరోడా**

ప్రకటన

నా క్లయింటు వురుం సాంబశివరావు గారి భార్య లీలాకుమారి, నివాసం : శనివారపుపేట గ్రామం, ఏలూరు మండలం, పశ్చిమగోదావరి జిల్లా.
ఈ దిగువ షెడ్యూలు ఆస్థికి సంబంధించిన యాజమాన్య బదిలీ సేల్ డీడ్ నెం. 3281/2009, తేదీ : 23-12-2009, ఎస్ఆర్ఓ, వట్లూరు.
షెడ్యూలు : పశ్చిమగోదావరి జిల్లా, ఏలూరు సబ్.డి. ఇలాకా ఏలూరు మండలం, శనివారపుపేట గ్రామపంచాయతీ, శనివారపుపేట గ్రామం, తాలూకు ఆర్.ఎస్.నెం. 81/1రు దాఖలా ఇప్పటి కొలతల ప్రకారం గల మా తాలూకు చ.గ. 288 లులో తూర్పువైపు మీకు విక్రయించిన చ.గ. 263లు స్థలమునకు హద్దులు :
తూర్పు : రాజవీధి,
దక్షిణం : షేక్ ఇస్మాయేలు గారు విక్రయించిన గోడ
పడమర: ఈ రోజున నేను పొన్నూరు హనుమంతరావు, వగైరాలకు విక్రయించిన స్థలం.
ఉత్తరం : పొన్నూరు కనకరాజుగారి తాలూకు గోడ

ఈ హద్దుల మధ్య చగ. 263లు అనగా 219 చ.మీ.ల స్తలమున్నూ, ఈ స్థలమునకు లోగడ నుండి మామూలుగా ఏర్పడి ఉన్నటువంటి రాకపోకలు యావత్తు యాజుమెంటు హక్కులతో సహా.

ఎగువ షెడ్యూలు దాఖలా ఆస్థికి 1401/1959, 1409/1959 లు లింక్ డాక్యుమెంట్స్‌గా ఉన్నవి. రిజి. డాక్యుమెంట్ నెం. 1401/1959, 1409/1959 ఒరిజినల్ డాక్యుమెంట్స్ జిరాక్స్ తీసుకొనుటకు వెళుచుండగా ప్రయాణంలో జారిపోయినవి. ఎవరికైనా ఈ రెండు డాక్యుమెంట్స్ దొరికిన యెడల ఈ దిగువ సంతకం దారుడి అడ్రస్‌కు అందజేయగలరు.

ఎగువ షెడ్యూల్ ఆసఉతల మీద నా క్లయింటు వురుం సాంబశివరావు గారి భార్యం వురుం లీలాకుమారి PIRAMAL CAPITAL AND HOUSING FINANCE LIMITED (PCHFL) నందు లోన్ (రుణం) పొందుచున్నారు. కావున, సదరు ఆస్థిపై ఏ విధమైన అభ్యంతరాలు వున్న యెడల ఏడు (7) దినములలోగా ఈ నా సంతకందారుడి అడ్రస్సుకి లిఖిత పూర్వకంగా తెలియజేయగలరు. లేనియడెల ఎవరికి ఏ విధమైన అభ్యంతరాలు లేవని భావించి లోను పొందుట జరుగును. గడువు తర్వాత ఏ విధమైన క్లెయిమ్‌లు, అభ్యంతరాలు నా క్లయింట్ (లేదా) రుణదాతను గాని ఏ విధమైన స్థిరపరచజాలవని యావన్మందికి తెలియజేయుచున్నాము.

నాగ వీరాంజనేయులు కోట, న్యాయవాది,
గవర్నమెంటు హాస్పిటల్ ఎదురు, పల్నాడురోడ్డు,
నరసరావుపేట, పల్నాడుజిల్లా. సెల్ : 94929 88811

ఒరిజినల్ డాక్యుమెంట్, లింకు డాక్యుమెంట్ మరియు రైతువారి పాస్ బుక్, సదరు పోలముకి CRDA వారు మంజూరు చేసిన యావత్తు రికార్డ్ పోయినవి

గుంటూరు జిల్లా, మంగళగిరి టౌన్, బాలాజీ నగర్, డోర్ నెం: 5-446 రు వాస్తవ్యులు రావూరి శివయ్య గారి కుమారుడు రావూరి కిషోర్ బాబు, వయస్సు 37 సం॥లు వారి ద్వారా సంజాయిషి పొందిన పిమ్మట తెలియజేయునది ఏమనగా....
నా యొక్క క్లయింట్ రావూరి కిషోర్ బాబు నకు గుంటూరు జిల్లా, మంగళగిరి మండలం, కురగల్లు గ్రామం నందు 1) సర్వే నెం 122 లో య. 0.0950 సెంట్లు, 2) సర్వే నెం 299-2 లో య.0.0950 సెంట్లు, 3) సర్వే నెం 234-E లో య. 0.06 సెంట్లు, మొత్తం వెరశి య.0.25 సెంట్లున్ను సదరు పొలముకి మంగళగిరి మండల రెవిన్యూ అధికారి వారు మంజూరు చేసిన రైతు వారి పట్టాదారు పాస్ పుస్తకము సదరు పట్టా నెం 1817 న్ను మరియు సదరు భూమి రాజధాని అభివృద్ధి నిమిత్తం CRDA కురగల్లు వారికి ల్యాండ్ పూలింగ్ నిమిత్తం ఇచ్చి 9.14 అగ్రిమెంట్ ది.01-11-2017 న CRDA కురగల్లు మంజూరు చేసిన 1) నివాస ఫ్లాట్ నెం 27-797-3799-10-B1 నకు చ.గ 250 లున్ను 2) వాణిజ్య ఫ్లాట్ నెం 27-799-3827-10-H1 నకు చ.గ 60 లున్ను మంజూరు చేసిన ఒరిజినల్ బాండ్స్. సదరు భూమి గల ఒరిజినల్ డాక్యుమెంట్, లింకు డాక్యుమెంట్స్ మరియు రైతువారి పాస్ బుక్, సదరు పోలముకి CRDA వారు మంజూరు చేసిన యావత్తు రికార్డ్ (ఫారం 9.6, ఫారం 9.14, లాటరీ పద్ధతిలో మంజూరు చేసిన నివాస, వాణిజ్య ఫ్లాట్స్ బాండ్స్) ది.20-01-2025 న మంగళగిరిలో ఇల్లు మారుతున్నప్పుడు సదరు పై తెలిపిన డాకుమెంట్స్ మొత్తం పోయినవి. సదరు డాక్యుమెంట్స్ కోసం ఎంత వెతికనను దొరకలేదు.
కావున సదరు ఒరిజినల్ డాక్యుమెంట్, లింకు డాక్యుమెంట్ మరియు రైతువారి పాస్ బుక్, సదరు పోలముకి CRDA వారు మంజూరు చేసిన యావత్తు రికార్డ్ ఎవరికైనను దొరికినచో 7 రోజులలో ఈ క్రింది అడ్రెస్స్ నకు తెలియపరచగలరు. అట్లు కానీ పక్షమములో ఎవరైన ఏ విధమైన అన్యాక్రాంతము చేసినచో మేము తీసుకొను చర్యలకు మీరే బాధ్యులు.
మంగళగిరి,
తారీఖు : 01-03-2025

బుల్లా చందు, B.Tech, B.L.
బుల్లా రమేష్ బాబు, B.A., L.L.B
అడ్వకేట్ & నోటరి,
గవర్నమెంట్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్
డోర్ నెం:5-517, రాజీవ్ సెంటర్,
మంగళగిరి, గుంటూరు జిల్లా,
సెల్ : 9394076578

సమీక్షలో మాట్లాడుతున్న న్యాయమూర్తి విజయకుమార్‌రెడ్డి

అధిక కేసుల పరిష్కారానికి కృషి చేయండి

లోక్‌అదాలత్‌పై పోలీసులతో సమీక్షలో న్యాయమూర్తి

ప్రజాశక్తి - సత్తెనపల్లి టౌన్

ఈనెల 8వ తేదీన జరిగే జాతీయ లోక్‌అదాలత్‌పై పోలీస్ అధికారులతో న్యాయమూర్తి సోమవారం సమీక్షించారు. సబ్‌కోర్టు హాలులో నిర్వహించిన సమీక్షలో సత్తెనపల్లి మండల న్యాయ సేవాధికార కమిటీ చైర్మన్, సత్తెనపల్లి సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) వి.విజయ కుమార్‌రెడ్డి మాట్లాడారు. సత్తెనపల్లి న్యాయస్థానం పరిధిలోని పోలీస్‌స్టేషన్లలో నమోదైన క్రిమినల్ కేసుల్లో రాజీ పడదగిన సెక్షన్‌కు సంబంధించిన కేసులు ఎన్ని ఉన్నాయి అని అడిగి స్టేషన్ హౌస్ ఆఫీసర్లతో మాట్లాడారు. ఎక్కువ కేసులు లోక్‌అదాలత్‌తో రాజీ మార్గం ద్వారా పరిష్కారం అయ్యేలా కృషి చేయాలని చెప్పారు. సమావేశంలో సబ్‌కోర్టు పి.పి బగ్గి నరసింహారావు, సత్తెనపల్లి పట్టణ సిఐ బ్రహ్మయ్య, రూరల్ సిఐ శ్రీనివాసరావు, పెదకూరపాడు సిఐ సురేష్, బెల్లంకొండ ఎస్ఐ ప్రవీణ్, అమరావతి ఎస్ఐ రాజశేఖర్, పెదకూరపాడు ఎస్ఐ అల్లూరిరెడ్డి, ముప్పాళ్ళ ఎఎస్ఐ మక్కెన మాధవరావు కానిస్టేబుళ్లు పాల్గొన్నారు.

శిక్షణకు హాజరైన పంచాయతీల అధికారులు

రోడ్డు పక్కన చెత్త కుప్పలుంటే కఠిన చర్యలు

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్ : రోడ్డు పక్కన చెత్తకుప్పలు కనపడితే కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులను పల్నాడు జిల్లా పంచాయతీ అధికారి హెచ్‌వి భాస్కర్‌రెడ్డి హెచ్చరించారు. మండలంలోని గుడిపూడిలో పంచాయతీలో ఈవోపీఆర్డీలకు ఒకరోజు శిక్షణను సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా భాస్కర్‌రెడ్డి మాట్లాడుతూ ప్రతి గ్రామపంచాయతీలో రాయబారుల ద్వారా ఇంటింటికీ చెత్తను సేకరించాలని, తడి చెత్త పొడి చెత్త వేరుచేసి వర్మీ కంపోస్టు తయారుచేసి గ్రామపంచాయతీలకు ఆదాయం వచ్చేలా చూడాలని చెప్పారు. ఈ ప్రక్రియను సజావుగా నిర్వహించని పంచాయతీ కార్యదర్శులు, విస్తరణాధికారులు, డివిజినల్ పంచాయతీ అధికారులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో డివిజనల్ పంచాయతీ అధికారి లక్ష్మణరావు రిసోర్స్ పర్సన్ ఆర్.నరసింహ నాయక్, 28 మండలాల విస్తరణ అధికారులు పాల్గొన్నారు.

రైతుసేవా కేంద్రాల ద్వారా గుర్తింపు కార్డులు

ప్రజాశక్తి - నకరికల్లు : మండలంలోని అన్ని రైతుసేవా కేంద్రాల్లో ఫార్మర్ రిజిస్టర్ ఐడి (11 అంకెల విశిష్ట సంఖ్య)ని జారీ చేస్తున్నట్లు మండల వ్యవసాయాధికారి దేవదాసు తెలిపారు. మండల కేంద్రమైన నకరికల్లు రైతుసేవా కేంద్రంలో సోమవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మండలంలో పిఎం కిసాన్ లబ్ధిదారులు 8864 ఉండగా 3745 మంది పీఎం కిసాన్ లబ్ధిదారు రైతులు, నాన్ పియం కిసాన్ రైతులు 1685 మొత్తంగా 5430 నమోదైనట్లు తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవసాయ శాఖ తరపున అన్ని సంక్షేమ కార్యక్రమాలకు ఫార్మర్ రిజిస్టర్ ఐడి నంబర్ తప్పనిసరిగా కావాలన్నారు. రైతులందరూ తమ ఆధార్ కార్డుతో పాటు పట్టాదార్ పాస్‌బుక్ నకలను, ఆధార్‌కు అనుసంధానించిన ఫోన్ నంబర్‌తో రైతుసేవా కేంద్రాల్లో సంప్రదించాలని సూచించారు.

టిడిపి నాయకుల మెప్పు కోసమే కృష్ణమురళి అరెస్టు

- ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్నా హింసిస్తూ పైశాచిక ఆనందం
- ఎన్ని కేసులు పెట్టినా న్యాయ పోరాటం చేస్తాం
- మాజీ ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి
- కోర్టులో పోసాని కృష్ణమురళి హాజరు నేపథ్యంలో భారీగా మోహరించిన పోలీసులు

ప్రజాశక్తి - పల్నాడు జిల్లా

ఏడేళ్లలోపు శిక్ష పడే కేసుల్లో 41 నోటీసులు ఇవ్వాలని సుప్రీం కోర్టు ఉత్తర్వులను పరిగణనలోకి తీసుకోకుండా, టిడిపి నాయకుల మెప్పు కోసమే పోసాని కృష్ణమురళిని పోలీసులు అరెస్టు చేశారని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి విమర్శించారు. టిడిపి పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి కొట్టా కిరణ్‌కుమార్ ఫిర్యాదు మేరకు నమోదైన కేసులో కృష్ణమురళిని నరసరావుపేట కోర్టులో సోమవారం హాజరు పరచగా ఆయనకు న్యాయమూర్తి రిమాండ్ విధించారు. ఈ నేపథ్యంలో మాజీ ఎమ్మెల్యేతోపాటు వైసిపి శ్రేణులు కోర్టు వద్దకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా మీడియాతో శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ఒకే కేసులో14 చోట్ల కేసులు పెట్టి, 14 ఎఫ్ఆర్‌లు కట్టడం అన్యాయమన్నారు. పోసాని కృష్ణమురళికి 62 ఏళ్లు దాటాయని, ఇటీవలే గుండెకు స్టంట్ వేయించుకున్నారని, వెన్ను నొప్పితో బాధ పడుతున్న ఆయన్ను హింసిస్తూ పైశాసిక ఆనందం పొందుతున్నారని దుయ్యబట్టారు. వైసిపి నాయకులపై ఎన్ని కేసులు పెట్టినా భయపడే ప్రసక్తే లేదని, చట్టపరంగా న్యాయ పోరాటం చేస్తామని అన్నారు. కృష్ణమురళి విడుదలయ్యే వరకు వైసిపి న్యాయవిభాగం ముందస్తు బెయిల్‌కు కృషి చేస్తుందని, పార్టీ అధినేత జగన్మోహన్‌రెడ్డి అండగా ఉంటారని అన్నారు. కూటమి ప్రభుత్వంపై ప్రజల్లో పూర్తిస్థాయి వ్యతిరేకత వచ్చిందని, ఎమ్మెల్సీ ఎన్నికలలో ఓటమి తప్పదని తెలిసి రిగ్గింగ్‌కు పాల్పడ్డారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

వాదనలిలా..

ఇదిలా ఉండగా కృష్ణమురళిని న్యాయమూర్తి ఎదుట ప్రవేశపెట్టిన సందర్భంలో ఆయన తరుపున బార్ కౌన్సిల్ సభ్యులు రోళ్ల మాధవి వాదనలు వినిపించారు. నిందితునిపై మోసిన నేరారోపణలకు ఏడేళ్లలోపు జైలు శిక్ష పడే అవకాశమే ఉందని, 41 నోటీసులు జారీ చేయవచ్చని రిమాండ్ తీసుకోవాల్సిన అవసరం లేదని అన్నారు. ఇంతవరకు 41 నోటీసులు నిందితునికి జారీ చేయలేదని చెప్పగా పిటి వారెంట్ పై ప్రవేశపెట్టే సమయంలో ఎలా ఇస్తారని న్యాయమూర్తి ప్రశ్నించారు. నిందితుని వయస్సు, ఆరోగ్య సమస్యలను పరిగణోలకి తీసుకుని వ్యక్తిగత పూచికత్తుపై విడుదల చేయాలని మాధవి కోరారు. ప్రాసిక్యూషన్ తరపున ఎపిపి లక్ష్మీరామ్ నాయక్ వాదిస్తూ నిందితునిపై రాష్ట్రవ్యాప్తంగా 15 కేసులు పెండింగ్లో ఉన్నాయని, వారం రోజుల పోలీస్ కస్టడీకి ఇవ్వాలని పిటిషన్ దాఖలు చేశారు. ఇరుపక్షాల వాదనలు విన్న న్యాయమూర్తి ఈనెల 13 వరకు కృష్ణమూరిళికి రిమాండ్ విధించారు. కోర్టువద్ద స్పెషల్ పార్టీ పోలీసులతో బందోబస్తును సత్తెనపల్లి డిఎస్.పి ఎం.హనుమంతరావు, నర్సరావుపేట మహిళా పోలీస్ స్టేషన్ డీఎస్పీ ఎం.వెంకటరమణ, వన్‌టౌన్, టూటౌన్ సిఐలు ఎంవి చరణ్, హైమారావు పర్యవేక్షించారు.

స్మార్ట్ ఫోన్లు, సోషల్ మీడియాకు బానిసలవ్వొద్దు

మహిళా దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు ఎస్ఎఫ్ఐ ఆటల పోటీలు

ప్రజాశక్తి-పిడుగురాళ్ల

మహిళా దినోత్సవ సందర్భంగా భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) ఆధ్వర్యంలో సోమవారం ఆటలు పోటీలు నిర్వహించారు. డ్రగ్స్ రహిత దేశంగా, సంపూర్ణ మహిళా రక్షణ రాష్ట్రంగా నిర్మించుకోవడం కోసం మండలంలోని తుమ్మలచెరువు హైస్కూల్లో పోటీలు నిర్వహించగా వాలీబాల్, కబడ్డీ, ఖోఖోలో విద్యార్థినీ విద్యార్థులు పోటాపోటీగా తలపడ్డారు. బహుమతుల ప్రదానోత్సవానికి ముఖ్యఅతిథిగా హాజరైన న్యాయవాది పి.నవ్య మాట్లాడుతూ విద్యార్థులు సోషల్ మీడియాకు, స్మార్ట్ ఫోన్లకు బానిసలు అవుతున్నారని, ఇది ప్రమాదకరమని చెప్పారు. సోషల్ మీడియా వల్ల అనేక ఇబ్బందులు వస్తున్నారని, ఇప్పటికే పలువురు వాటిబారిన పడి జీవితాన్ని నాశనం చేసుకున్నారని వివరించారు. శ్రద్ధగా చదువుకోవడంతోపాటు క్రీడల్లోనూ ఆసక్తి పెంచుకోవాలని, నైపుణ్యాలను మెరుగుపరుచుకుని ప్రతిభ చూపాలని సూచించారు. అనంతరం విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ పల్నాడు జిల్లా కన్వీనర్ కె.సాయికుమార్, మండల అధ్యక్షులు కె.రోహిత్, నాయకులు వ్యాసిన్, నాగూర్, నరేంద్ర, పాఠశాల హెచ్‌ఎం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బహుమతులు అందుకుంటున్న విద్యార్థినులు

పారిశ్రామిక ప్రగతికి వెలగపూడి రామకృష్ణ బీజం

నేడు 129వ జయంతి ఉత్సవాలు - సీనియర్ ఉద్యోగులకు బంగారు పతకాలతో సత్కారం

ప్రజాశక్తి - మాచర్ల

ఆంధ్ర, ఒరిస్సా, తమిళనాడు రాష్ట్రాల్లో పరిశ్రమలు స్థాపించి, దక్షిణ భారతదేశంలో పారిశ్రామిక ప్రగతికి బీజం వేసిన తొలితరం పారిశ్రామిక వేత్తల్లో వెలగపూడి రామకృష్ణ ఒకరుగా పేరొందారు. మంగళవారం ఆయన 129వ జయంతి సందర్భంగా ఉత్సవాల నిర్వహణకు మాచర్ల కెసిపి సంస్థ ఏర్పాట్లు చేసింది.

ఉమ్మడి గుంటూరు జిల్లా, నగరం మండలం, బెల్లంవారిపాలెంలో 1896 మార్చి 4న వెలగపూడి వెంకట సుబ్బయ్య చౌదరి దంపతులకు రామకృష్ణ జన్మించారు. 1916లో ఎడింబరు, ఆక్స్‌ఫర్డు యూనివర్సిటీల నుండి ఎంఎ, బి.ఎస్సీ పట్టాలను పొందారు. 1922లో ఐసిఎస్ పూర్తి చేసి మద్రాసు రాష్ట్రంలో చెంగల్పట్టు అసిస్టెంట్ కలెక్టరుగా, 1925లో జయపురం సంస్థానంలో దివానుగా, మద్రాసు ఇండస్ట్రీసు డైరెక్టర్‌గా, లేబరు కమిషనరుగా, 1942లో లేబర్ ట్రిబ్యునల్ బోర్డు ఛైర్మన్‌గా, రీసెటిల్‌మెంట్ అండ్ ఎంప్లాయిమెంట్ శాఖ డైరెక్టరుగా పని చేసిన ఆయన, మద్రాసు ప్రభుత్వ డెవలప్‌మెంట్ కమిషన్‌గా ఉద్యోగ విరమణ చేశారు. రాజ్యసభ సభ్యులుగానూ వ్యవహరించిన ఆయన 1941లో ఉయ్యూరులో ఖాయలా పడిన పంచదార మిల్లును తీసుకొని కెసిపి షుగరు పేరుతో సహకార రంగంలో అభివృద్ధి చేశారు. ఆంధ్రా షుగర్స్ తణుకు, సర్వారయ షుగర్స్, దక్కన్ షుగర్స్ ఈయన ప్రోత్సాహంతో రూపుదిద్దుకున్నవే. 1955లో నాగార్జునసాగర్ ఆనకట్ట నిర్మాణం కోసం మాచర్లలో సిమెంట్ కంపెనీని ఏడాదిలో నిర్మాణం కాగా అందులో రామకృష్ణ భాగస్వామి అయ్యారు. 1958లో పంచదార పరిశ్రమలకు కావాల్సిన యంత్రాలు తయారి కోసం హెవీ ఇంజినీరింగ్ కంపెనీ మద్రాసులో స్థాపించారు. కావేరి షుగర్స్ అండ్ కెమికల్స్, జయపూర్ ట్రైనింగ్ సిండికేట్, కెసిపి లిమిటెడ్ డైరెక్టరుగా, ఎసిసి ఛైర్మన్‌గా పనిచేశారు.

మాచర్లలోని కెసిపి సిమెంట్ ఫ్యాక్టరీ, రామకృష్ణ (ఇన్‌సెట్)

వెలగపూడి రామకృష్ణ అనేక విద్యాలయాల స్థాపనకు భూరి విరాళాలు ఇచ్చారు. వాటిల్లో నగరం వెలగపూడి రామకృష్ణ మెమోరియల్ కాలేజి, తెనాలి విఎస్ ఆం అండ్ ఎన్‌విఆర్ కాలేజి, విజయవాడ వెలగపూడి రామకృష్ణ సిద్ధార్థ ఇంజినీరింగ్ కాలేజి, విజయవాడ వెలగపూడి దుర్గాంబ సిద్ధార్థ న్యాయ కళాశాల, విజయవాడ కెసిపి సిద్ధార్థ ఆదర్శ రెసిడెన్షియల్ స్కూల్‌కు విరాళిచ్చారు. 1968 సెప్టెంబరు 13న మరణించిన రామకృష్ణ జయంతి ఉత్సవాలను మంగళవారం ఘనంగా నిర్వహిస్తామని మాచర్ల కెసిపి జిఎం వెంకటరమణ తెలిపారు. కెసిపి సంస్థలో 20-25 ఏళ్లుగా ఉద్యోగాలు చేస్తున్న ఉద్యోగులకు గోల్డ్ కాయిన్స్‌తో సత్కరిస్తామని తెలిపారు.

ఉపాధిపనిలో మృతి చెందిన కూలీలు సాంబశివరావు, శివమ్మ కుటుంబాలకు

రూ.25 లక్షల చొప్పన పరిహారమివ్వాలి

వ్యవసాయ కార్మిక, రైతు సంఘాల డిమాండ్ - మృతుల కుటుంబాలకు పరామర్శ

బాధితుల కుటుంబాన్ని పరామర్శిస్తున్ననాయకులు ఈమని అప్పారావు, సాంబిరెడ్డి తదితరులు

ప్రజాశక్తి - కొల్లిపర

ఉపాధి పనిలో మృతి చెందిన కూలీలకు న్యాయం చేయాలని, మృతుల కుటుంబ సభ్యులకు రూ.25లక్షల చొప్పున పరిహారం ఇవ్వాలని వ్యకాస జిల్లా కార్యదర్శి ఈమని అప్పారావు డిమాండ్‌చేశారు. సోమవారం మృతుల కుటుంబ సభ్యులను రైతు సంఘం నాయకులు ములకా శివసాంబిరెడ్డితో కలసి పరామర్శించారు. ఈ సందర్భగా వారు మాట్లాడారు. మండలం దావులూరి గ్రామానికి చెందిన మృతులు నిశంకర్ రావు సాంబశివరావు , గమిడి శివమ్మ కుటుంబా లను ప్రభుత్వం ఆదుకోవాలన్నారు. నిశంకర్‌రావు సాంబశివరావు ఉపాధి పనికి వెళ్లి పనిచేస్తూ కాలువలో ముందుకు పడి చనిపోవడం జరిగిందని, ముందుకు పడిపోవడంతో తోటి ఉపాధి కూలీలు ఆయనను ప్రాథమిక వైద్యం కోసం కొల్లిపర హాస్పిటల్‌కి తీసుకెళ్లడం జరిగిందని రెండో తేదీన ఆయన చనిపోయారని కుటుంబ సభ్యులు తెలిపారు. అలాగే గమిడిశివమ్మ ఉపాధి పనికి బయలుదేరి దారి మధ్యలో చనిపోయారని అని వారి కుటుంబ సభ్యులు తెలిపారు. వీరికి ప్రభుత్వం వైపు నుండి ఎటువంటి నష్టపరిహారం ఇవ్వలేదని, వీరు పేద కుటుంబానికి చెందిన వారిని, ఎకరం రెండు ఎకరాలు కౌలుకు చేస్తూ ఇల్లు గడవక ఉపాధి పనికి వచ్చారని , ప్రమాదానికి గురై చనిపోయారని వారి కుటుంబాన్ని ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని వారు తెలిపారు. అలాగే ప్రభుత్వం ఉపాధి కూలీలకు

ఇఒపిఆర్‌డికి వినతి పత్రం ఇస్తున్న నాయకులు

మౌలిక వసతులు కల్పించడం లేదని, మెడికల్ కిట్లు అందుబాటులో లేవని, రోజుకు రెండు పూటలా హాజరు వేయడం తీవ్రమైన ఎండల వల్ల వడదెబ్బ తగిలి ఉపాధి కూలీలు ప్రాణాలు కోల్పోతున్నారని ఈ సమస్యలను వెంటనే పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు. పని ప్రదేశంలో ఉపాధి కూలీలకు మెడికల్ కిట్లు ఇవ్వాలని అలాగే టెంటు ఇతర పనిముట్లు కూడా ఇవ్వాలని డిమాండ్ చేశారు . కొల్లిపర మండలంలో గత నెల రోజుల క్రితం పని చేస్తే వాటికి ఇంతవరకు బిల్లులు పడలేదని, వారికి వేతనాలు చెల్లించలేదని వెంటనే వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల నాయకులు జిలుగు ముక్కంటి తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఉపాధి కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని కొల్లిపర మండల పరిషత్ ఇఒపిఆర్‌డి భార్గవ్‌కు అందజేశారు.

అప్పుల భారాన్ని పెంచేలా రాష్ట్ర బడ్జెట్

రౌండ్‌టేబుల్ సమావేశంలో వక్తలు

సమావేశంలో మాట్లాడుతున్న ముప్పాళ్ల నాగేశ్వరరావు

ప్రజాశక్తి - గుంటూరు

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ ప్రజలపై అప్పుల భారాన్ని మరింత పెంచే విధంగా ఉందని రాజకీయ పార్టీలు, వివిధ సంఘాల నాయకులు అన్నారు. సోమవారం జన చైతన్య వేదిక ఆధ్వర్యంలో గుంటూరులో రాష్ట్ర బడ్జెట్ పై రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. జన చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వి. లక్ష్మణ రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ళ నాగేశ్వరరావు ప్రసంగిస్తూ దేశవ్యాప్తంగా 2000 వ సంవత్సరం వరకు 56 లక్షల కోట్లు కేంద్ర ప్రభుత్వాలు అప్పులు చేస్తే, నేడు బిజెపి పాలనలో 200 లక్షల కోట్లకు రుణ భారం పెరిగిందని, ఆంధ్రప్రదేశ్ లో కూడా 2023 - 24 నాటికి రూ.10 లక్షల కోట్ల అప్పులు ఉంటే నేడు కూటమి ప్రభుత్వం 9 నెలల్లోనే మరో లక్ష కోట్ల అప్పు చేసిందని, 2025 - 26 బడ్జెట్ లో మరో లక్ష కోట్లకు పైగా అప్పులు చేయడానికి సిద్ధమైందన్నారు. డబుల్ ఇంజన్ సర్కార్ తో రాష్ట్రానికి చేకూరుతున్న ప్రయోజనం శూన్యమని, కేంద్ర ప్రభుత్వం విభజన చట్టం హామీలను అమలు చేయకుండా రాజధాని నిర్మాణానికి గ్రాంటులు ఇవ్వకుండా అప్పులు ఇప్పిస్తూ రుణ భారాన్ని పెంచుతుందన్నారు. మాజీ శాసనసభ్యులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత షేక్ మస్తాన్ వలి ప్రసంగిస్తూ కూటమి ప్రభుత్వం ఎన్నికల సందర్భంలో ప్రకటించిన నిరుద్యోగ భృతి, ఆడబిడ్డ నిధి పేరుతో ప్రతి మహిళకు ప్రతినెల ఇస్తానన్న రూ.1500, మహిళలకు ఉచిత బస్ ప్రయాణం, డ్వాక్రా మహిళలను వడ్డీ రహిత రుణాలకు నేటి బడ్జెట్‌లో ఎలాంటి కేటాయింపులు జరగలేదన్నారు. రాష్ట్ర ముఖ చిత్రాన్ని మార్చే శక్తి గల పోలవరం జాతీయ ప్రాజెక్టును బ్యారేజ్ గా మార్చారని, బడ్జెట్ లో రూ.6000 కోట్లు రాష్ట్ర ప్రభుత్వం పోలవరానికి కేటాయించే బదులు కేంద్ర ప్రభుత్వం నుండి గ్రాంట్ రూపంలో కూటమి ప్రభుత్వం రాబట్టాలన్నారు. బడ్జెట్ పుస్తకం రియల్ ఎస్టేట్ బ్రోచర్‌గా రంగులతో మెరుస్తుందని, ప్రజల జీవితాలలో మంచి మార్పుకు దోహద పడేలా లేదన్నారు. జనచైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి మాట్లాడుతూ ధరల స్థిరీకరణ నిధి కోసం కేవలం రూ.300 కోట్లు కేటాయించడం ద్వారా రైతులకు గిట్టుబాటు ధర పొందలేని పరిస్థితి ఏర్పడుతుందన్నారు. ప్రతి నెలా రూ.5000 కోట్ల అప్పులు తీర్చడానికి బడ్జెట్ లో కేటాయింపులు ఉంటే, మరోవైపు మరో లక్ష కోట్లు అప్పు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం సిద్ధపడటం మంచిది కాదన్నారు. గతంలో నీటిపారుదల ప్రాజెక్టులకు రాష్ట్ర బడ్జెట్ లలో 10నుండీ 15 శాతం కేటాయిస్తే నేడు కేవలం 3.5 శాతం మాత్రమే కేటాయించడం విచారకరమన్నారు. ప్రకాశం, నెల్లూరు జిల్లాలలో వెనుకబడిన ప్రాంతాలకు నీరు అందించే వెలుగొండ ప్రాజెక్టుకు కేవలం రూ. 359 కోట్లు కేటాయించి రైతాంగాన్ని నిరాశ పరిచారన్నారు. బడ్జెట్ లో కేటాయింపులకు ఆచరణలో వాస్తవిక వ్యయానికి సంబంధం ఉండటం లేదన్నారు. కార్యక్రమంలో నేస్తం సహ వ్యవస్థాపకులు టీ. ధనుంజయ రెడ్డి, రేట్ పేయర్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఓరుగంటి నారాయణరెడ్డి, రాజ్యాంగ చర్చావేదిక కన్వీనర్ అవధానుల హరి, ప్రోగ్రెసివ్ ఫోరం అధ్యక్షులు మురళీకృష్ణ తదితరులు ప్రసంగించారు.

నల్లమడకు నిధులు కేటాయించకపోవడం అన్యాయం

నల్లమడ రైతుసంఘం అధ్యక్షులు కొల్లా రాజమోహన్‌రావు

గుంటూరు ఛానల్ పనులు వెంటనే చేపట్టాలని, రైతులపై పెట్టిన కేసులనుఎత్తివేయాలని డిమాండ్

విస్తృత సమావేశంలో మాట్లాడుతున్న డాక్టర్ కొల్లా రాజమోహన్‌రావు

ప్రజాశక్తి - పెదనందిపాడు

బడ్జెట్‌లో నల్లమడ ఆధునీకరణకు నిధులు కేటాయించకపోవడం అన్యాయమనినల్లమడ రైతు సంఘం అధ్యక్షులు కొల్లా రాజమోహన్‌రావు తెలిపారు. సోమవారం పెదనందిపాడు శివాలయ మండపంలో నాయకులు యార్లగడ్డ అంకమ్మ చౌదరి అధ్యక్షతన విస్తృత సమావేశంలో ఆయన ప్రసంగించారు. గుంటూరు ఛానల్ పర్చూరు వరకు పొడిగించడానికి రూ.100 కోట్లను బడ్జెట్లో శాంక్షన్ చేసినట్లుగా కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, స్థానిక ఎమ్మెల్యే ప్రకటించడాన్ని స్వాగతిస్తున్నామని, తక్షణం ఛానల్ పనులు ప్రారంభించాలని కోరారు. గుంటూరు ఛానల్ కి అవసరమైన మొత్తం రూ. 400 కోట్ల నిధులు ఒక్కసారే కేటాయించితే బాగుండేదని నల్లమడ రైతు సంఘం భావిస్తున్నదన్నారు. కొన్ని ఇరిగేషన్ ప్రాజెక్టులు డబ్బులు కేటాయింపు లేక మధ్యలో ఆగిపోయాయి. ఆ పరిస్థితి తలెత్తకుండా చూడమని ప్రభుత్వాన్ని కోరారు. వెంటనే పనులు మొదలుపెట్టి, పొలాల్లోకి నీళ్లు వచ్చేటట్టుగా చూడవలసిందిగా కోరారు. 2017 సంవత్సరంలో ఇరిగేషన్ చీఫ్ ఇంజనీర్ పెదనందిపాడు కాలేజీలో గుంటూరు ఛానల్‌ను పర్చూరు వరకు పొడిగిస్తామని ప్రకటించారని, ఆ తర్వాత 2019లో ప్రభుత్వం పరిపాలన అనుమతి అడ్మినిస్ట్రేషన్ శాంక్షన్ ఇవ్వడం, అనంతరం సర్వేకి శాంక్షన్ చేయడం, టెండర్లు పిలవడం జరిగిందన్నారు. అయితే ఇంతవరకు ఏమి పనులు జరగకపోవడం విచారకరమన్నారు. అదేవిధంగా నల్లమడ వాగు వరదల వల్ల తీవ్రమైనటువంటి నష్టం జరుగుతూనే ఉందని, ఆరు నియోజకవర్గాలలోని 10 మండలాల్లో జరుగుతున్న నష్టాన్ని స్వయంగా 1962లో మిత్ర కమిటీ పరిశీలించిందని తెలిపారు. అనంతరం కూడా వివిధ కమిటీలు పరిశీలించాయి. అందరూ నల్లమడ వాగుని ఆధునికరణ చేయాలని ముక్తకంఠంతో నివేదికలు ఇచ్చారు. కానీ ఏ ఒక్క కమిటీ రిపోర్టు కూడా ఇంతవరకు అమలుకు నోచుకోలేదన్నారు. శాశ్వత వరద నివారణకు నిధులు విడుదల చేస్తామని, 2016లో ఆనాటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కాకుమాను బహిరంగ సభలో కూడా ప్రకటించారు.గత ఎన్నికల ప్రచారంలో కూడా నల్లమడ ముంపు శాశ్వత నివారణకు హామీ ఇచ్చారు. కానీ ప్రస్తుతం బడ్జెట్లో నల్లమడవాగు ఆధునీకరణకు నిధులు కేటాయించకపోవడం ఈ ప్రాంతానికి జరిగినటువంటి అన్యాయంగా భావిస్తున్నామని తెలిపారు. అదేవిధంగా గుంటూరు చానల్ పొడిగింపు కు దశాబ్దాలుగా జరుగుతున్న ఆందోళనలో భాగంగా రెండుసార్లు పాదయాత్రలు చేశామని, కలెక్టర్ ఆఫీస్ దగ్గర 20 రోజులు వరుసగా నిరసన దీక్షలు చేసిన సందర్భంలో పోలీసులు శిబిరాన్ని ఎత్తివేసి కేసులు పెట్టారని చెప్పారు. శాంతియుతంగా నిరసన తెలియజేస్తున్న 29 మంది రైతులపై పెదనందిపాడు పోలీస్ స్టేషన్లో కేసులు పెట్టారని తెలిపారు. అందులో 16 మంది మహిళ రైతులు ఉన్నారని పేర్కొన్నారు. కేసులు ఎత్తివేస్తామని నాయకులు వాగ్దానాలు చేశారు కానీ, ఇంతవరకు పట్టించుకోకపోవడం తగదని అన్నారు. కేసులు ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. పెదనందిపాడు ప్రాంతంలో పత్తి, శనగ, మిర్చి గిట్టుబాటు ధర లేకపోవడంతో రైతులు పొగాకు వైపు వెళ్లారన్నారు. రెండు సంవత్సరాలుగా ఆశజకంగా క్వింటాళ్ల రూ.15వేలు పలికిన పొగాకు ప్రస్తుతం రూ.6వేల నుండి రూ.4వేలకు పడిపోయిందన్నారు. ప్రభుత్వం కలగజేసుకొని పొగాకు రైతులకు సహాయం చేసి ఆదుకోవాలని రాజమోహన్‌రావు కోరారు. సమావేశంలో మన్నవ హరి ప్రసాద్, రావి శివరామకృష్ణయ్య, పోతినేని వేణు, కొల్లా నిర్మల, బండి నాగేశ్వరరావు, లావు చౌడేశ్వరి, దివి ప్రమీల, పంగులూరి హరిబాబు, కొల్లా రామన్, పెద్ది ఉమామహేశ్వరరావు, చెన్నుపాటి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

శివాలయంలో రూ.9 లక్షల ఆభరణాలు చోరీ

ప్రజాశక్తి - ప్రత్తిపాడు

గొట్టిపాడు శివాలయంలో ఆదివారం అర్ధరాత్రి దొంగలు పడి దాదాపు రూ.9లక్షల విలువైన వెండి, బంగారు ఆభరణాలు చోరీ చేశారు. సోమవారం పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం సోమవారం ఉదయం ఆలయానికి వచ్చిన గ్రామస్తుడు వేలి వెల్లి శ్రీనివాసరావు ఆలయం ఉత్తరం వైపు ద్వారం పగల గొట్టి ఉండటం, అలాగే తూర్పు వైపు ద్వారం కూడా పగల కొట్టి తెరిచి ఉండటం గమనించి వెంటనే గ్రామస్తులకు తెలపాడు. అనంతరం ఆలయ ధర్మ కర్త పచ్చల అప్పారావు స్వామి వారి వెండి నాగ భరణం అమ్మ వారి బంగారు తాళి బొట్టు తాడు, బంగారపు ముక్కెర, మరియు ఉత్సవ మూర్తుల అలంకార వెండి వస్తువులు దొంగతనం గురి అయినట్లు గుర్తించారు. వెంటనే పోలీసులకు తెలపడం తో ఎస్ ఐ నాగేంద్ర గుంటూరు నుండి క్లూస్ టీమ్‌ను రప్పించి సంఘటన పరిశీలించి వేలి ముద్రలు సేకరించారు. ధర్మకర్త పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ ఐ తెలిపారు.

అనధికార, అక్రమ నిర్మాణాలపై కఠిన చర్యలు

ప్రజాశక్తి - గుంటూరు

గుంటూరు నగరంలో అనుమతులు లేని, నిబంధనలకు విరుద్ధంగా చేపట్టే నిర్మాణాలపై కఠిన చర్యలు తీసుకుంటామని, భవన నిర్మాణ పనులు ప్రారంభించిన నాటి నుండే నిబంధనల ప్రకారం చేపట్టాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. దేశ అత్యున్నత న్యాయస్థానం 2024 డిశంబర్ 17న వెలువరిచిన ఉత్తర్వుల మేరకు, ఏపి హైకోర్ట్ రిజిస్ట్రార్ ఆదేశాలను అనుసరించి రాష్ట్ర పురపాలన, పట్టణాభివద్ధి శాఖ ప్రధాన కార్యదర్శి ఎస్.సురేష్ కుమార్ రాష్ట్రంలో అనధికార కట్టడాల నిరోధానికి ప్రత్యేక మార్గదర్శకాలను అమలు చేయాలని ఫిబ్రవరి 2న ఉత్తర్వులు జారీ చేశారన్నారు. సదరు ఉత్తర్వులు గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలో తక్షణం అమలులోకి వస్తాయని, భవన నిర్మాణదారులు, బిల్డర్లు విధిగా పాటించాలని, అతిక్రమించిన వారిపై కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. భవన నిర్మాణానికి అనుమతులిచ్చే సమయంలోనే ఆక్యుపెన్సీ సర్టిఫికెట్ పొందిన తర్వాతనే భవనంలోని నివాసానికి అనుమతి ఇస్తామని భవన నిర్మాణ యజమాని నుండి అంగీకార పత్రం తీసుకుంటామన్నారు. భవన నిర్మాణదారులు భవన నిర్మాణాలు పూర్తి అయ్యే వరకు నిర్మాణ అనుమతి ప్లాన్ ని ముందువైపు ప్రదర్శించాలని అన్నారు. నిర్మాణ సమయంలో ఉల్లంఘనలు జరగకుండా పట్టణ ప్రణాళిక అధికారులు ఎప్పటికప్పుడు తనిఖీలు చేస్తారని, భవన నిర్మాణ యజమాని విధిగా రిజిస్టర్ నిర్వహించాలని, సంబందిత వార్డు ప్రణాళిక అధికారులు నిర్మాణ దశలో ఉన్న భవనాలను తనిఖీలు నిర్వహించేటప్పుడు సదరు రిజిస్టర్ లో తనిఖీ చేసిన తేదీతో పాటు, నిబంధనలకు అనుగుణంగా జరుగతున్నదీ, లేనిదీ పూర్తి వివరాలను నమోదు చేస్తారన్నారు. భవన నిర్మాణంలో ఒప్పందాలను, నిబంధనలను ఉల్లఘించినట్లు తనిఖీల్లో గుర్తిస్తే సదరు నిర్మాణాలకు ఆక్యుపెన్సీ సర్టిఫికెట్ నిలిపుదల చేస్తామని చెప్పారు. ఇందుకు విరుద్ధంగా వ్యవహరించిన అధికారులపై కూడా శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఆక్యుపెన్సీ పొందిన అనంతరం కూడా అనధికార నిర్మాణాలు చేస్తే, నిర్మాణాలను అతిక్రమించిన చర్యలు తప్పవన్నారు. ఆక్యుపెన్సీ సర్టిఫికెట్ లేని భవనాలకు త్రాగునీరు, డ్రైనేజి, విద్యుత్ కనెక్షన్ లు మంజూరు చేయబడవన్నారు. అక్రమ నిర్మాణాల్లో వ్యాపారాల నిర్వహణకు ట్రేడ్, వ్యాపారాలకు సంబందించిన అన్ని రకాల అనుమతులు మంజూరు చేయబడవన్నారు. బ్యాంక్ లు లేదా ఇతర ఆర్థిక సంస్థలు ఆక్యుపెన్సీ సర్టిఫికెట్ ఉన్న భవనాలకే రుణాలు మంజూరు చేస్తాయన్నారు. అతిక్రమించిన నిబంధనలను క్రమబద్ధీకరించుకొని ఆక్యుపెన్సీ కోసం దరఖాస్తు చేసిన 90 రోజుల్లోగా అధికారులు క్షేత్ర స్థాయి పరిశీలన, తుది అనుమతులను జారీ చేయడం జరుగుతుందని తెలిపారు.

ప్రారంభమైన మహిళల బాల్ బ్యాడ్మింటన్ పోటీలు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

నరసరావుపేట మండలం కేశానుపల్లి గ్రామ సమీపంలోని ఎంఎఎం ఫార్మసీ కళాశాలలో ఆచార్య నాగార్జున యూనివర్సిటీ అంతర్ కళాశాలల మహిళ బాల్ బ్యాడ్మింటన్ పోటీలు సోమవారం అట్టహాసంగా ప్రారంభ మయ్యాయని ఆ కళాశాల చైర్మన్ మేదరమెట్ల రామ శేషగిరిరావు తెలిపారు. పోటీలకు ట్రైనీ టాట్స్ స్కూల్ అధినేత పాతూరి కోటేశ్వరమ్మ, ఏ. ఎన్. యు ప్రొఫెసర్ ఫిజికల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ పిపి ఎస్ పాల్ కుమార్ ముఖ్య అతిధులుగా హాజరయ్యారు. రామశేషగిరిరావు మాట్లాడుతూ విద్యార్థులు చరవాణిలకు బానిసలుగా మారి ఆటపాటలకు దూరంగా ఉంటున్నారన్నారు. విద్యార్థినులు చదువుతో పాటు అన్ని రంగా లలో రాణించాలన్నారు. కళాశాల డైరెక్టర్ దరువురి శ్రావ్య మాట్లాడుతూ తమ కళాశాలలో ప్రతి విద్యార్థినికి చదువుతో పాటు ఆటపాటలకు ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. పోటీలకు ఎంపికైన విద్యార్థులు ఆల్ ఇండియా

పోటీల ప్రారంభంలో పాల్గొన్న అతిథులు

అంతర యూనివర్సిటీ బాల్ బ్యాట్మెంటన్ ఉమెన్ అల్లప్ప యూనివర్సిటీ కరైకుడిలో జరిగే పోటీలలో పాల్గొంటారని టోర్నమెంట్ చైర్మన్ డాక్టర్ ఎం. ప్రసాదరావు తెలిపారు. ఈ పోటీలలో మొత్తం 5 టీములు పాల్గొంటున్నాయని ధనలక్ష్మి కాలేజ్ ఆఫ్ ఎడ్యుకేషన్ ఆరేపల్లి ముప్పాళ్ళ, ఎంఎఎం కాలేజ్ ఆఫ్ ఫార్మసీ కేసానుపల్లి, కృష్ణవేణి డిగ్రీ కాలేజ్ నరసరావుపేట, యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ అండ్ స్పోర్ట్స్ సైన్సెస్ ఆచార్య నాగార్జున యూనివర్సిటీ, జె ఎం జె కాలేజ్ ఫర్ ఉమెన్ తెనాలి జట్టులు పాల్గొన్నాయని తెలిపారు. పోటీలకు సెలక్షన్ కమిటీ సభ్యులుగా డాక్టర్ సిహెచ్ వెంకట్రావు ధనలక్ష్మి ఫిజికల్ ఎడ్యుకేషన్ కాలేజ్ ముప్పాళ్ళ, జె ప్రేమ్ కుమార్ సాధన డిగ్రీ కాలేజ్ రేపల్లె, ఈదర ఆదిబాబు కష్ణవేణి డిగ్రీ కాలేజ్, డాక్టర్ అరుణ సుజాత జే ఎం జే కాలేజ్ తెనాలి వారు వ్యవహరిస్తున్నారని తెలిపారు. నాకౌట్ మ్యాచ్‌లో జరిగిన పోటీలలో కృష్ణవేణి డిగ్రీ కళాశాల నరసరావుపేట లీగ్ మ్యాచ్‌లో యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ అండ్ స్పోర్ట్స్ సైన్స్ ఆచార్య నాగార్జున యూనివర్సిటీ ముందంజలో ఉన్నాయని నిర్వాహకులు ఫిజికల్ డైరెక్టర్ జె. శంకర్ తెలిపారు. కార్యక్రమంలో ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్ రామారావు, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో విద్యార్థినులకు వ్యాసరచన పోటీలు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వారోత్సవాలను పురస్కరించుకొని పల్నాడు జిల్లా ఎస్.పి కంచి శ్రీనివాసరావు ఆదేశాల మేరకు పోలీసు అధికారుల ఆధ్వర్యంలో జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థినిలకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. మహిళల భద్రత, హక్కులు సాధికారత, మహిళా చట్టాలు, ఫోక్సో యాక్ట్, ర్యాగింగ్, ఈవ్ టీజింగ్, గుడ్‌టచ్, బ్యాడ్‌టచ్ విషయాలపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. సమాజంలో మహిళల పాత్ర, రక్షణ, హక్కుల గురించి అవగాహన కల్పించడమే ఈ పోటీల ముఖ్య ఉద్దేశ్యమని అధికారులు తెలిపారు. మహిళలు, చిన్నారులకు అత్యవసర సమయంలో సహాయం కొరకు హెల్ప్‌లైన్ నెంబర్లు చైల్డ్ హెల్ప్ లైన్: 1098, ఉమెన్ హెల్ప్ లైన్: 181, పోలీస్ హెల్ప్ లైన్: 112, సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్: 1930 నందు సంప్రదించి పోలీసుల సహాయం పొందాలన్నారు.

ఇష్టంతో చదివితే అద్భుతమైన విజయాలు

విద్యార్థులతో పాఠశాల ఉపాధ్యాయులు

ప్రజాశక్తి - విజయపురిసౌత్

ప్రతి విద్యార్థి ఇష్టంతో, ఆరోగ్యాన్ని పరిరక్షించుకుంటూ చదివితే అద్భుతమైన విజయాలను సాధించవచ్చు అని సీనియర్ డాక్టర్, రోటరీ క్లబ్ డిప్యూటీ గవర్నర్ డాక్టర్ కొండవీటి రామకోటయ్య తెలిపారు. సోమవారం ప్రభుత్వ ఆడపిల్లల హరిజన గిరిజన ఆశ్రమ పాఠశాల, ఎత్తిపోతలలో పదవ తరగతి విద్యార్థులకు రోటరీ క్లబ్ ఆఫ్ మాచర్ల వారి ఆధ్వర్యంలో పరీక్షలు రాసే విధానం, మోటివేషన్, ఆరోగ్య సమస్యలు, అవగాహనపై ప్రత్యేక తరగతులను నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న రోటరీ క్లబ్ అధ్యక్షురాలు కొండవీటి కృష్ణకుమారి, సెక్రెటరీ నిమ్మగడ్డ సురేఖ, ట్రెజరర్ అన్నపురెడ్డి లక్ష్మి మాట్లాడుతూ పరీక్షలు అంటే భయపడకుండా ప్రణాళికతో, సమయానుకూలంగా చదువుకోవడం ద్వారా పరీక్షలలో మంచి ఫలితాలను పొందాలని ఆకాంక్షించారు. పదవ తరగతి పరీక్షలు జీవితానికి తొలిమెట్టని, అద్భుతమైన ఫలితాలను పొందడం ద్వారా పాఠశాల ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు, చదువుతున్న పాఠశాలకు కూడా మంచి ఖ్యాతిని తేవాలని ప్రోగ్రాం కన్వీనర్ పఠాన్ నాగూర్‌వలి, సత్యప్రసాద్, కూరపాటి శివ కోరారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయిని దుర్గా భవాని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మహిళాభివృద్ధికి అధిక ప్రాధాన్యతనిస్తున్న సీఎం

యాగంటి మల్లిఖార్జునరావు

ప్రజాశక్తి - మాచర్ల రూరల్ :

మహిళల అభివద్ధికి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని మాచర్ల మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ యాగంటి మల్లిఖార్జున రావు అన్నారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఈనెల 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని లక్ష 2వేల మంది మహిళలకు కుట్టు మిషన్లు అందజేయాలని కూటమి ప్రభుత్వం నిర్ణయించినట్లు పేర్కొన్నారు. ఇందుకు రూ. 255 కోట్లను సీఎం ఖర్చు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. బీసీ సంక్షేమ కార్పొరేషన్ ద్వారా 46044 మందికి, ఈడబ్ల్యూఎస్ సామాజిక వర్గాలకు చెందిన 45,772, కాపు కార్పొరేషన్ ద్వారా కాపు సామాజిక వర్గానికి చెందిన 11016 మందిని ఎంపిక చేసినట్లు తెలిపారు. మహిళల భవిష్యత్తుపై భరోసా లభించేలా టైలరింగ్‌లో నిష్ణాతులైన వారితో 90 రోజుల పాటు శిక్షణ అందించనున్నట్లు ఆయన పేర్కొన్నారు. శిక్షణ అనంతరం లబ్ధిదారులకు ఉచితంగా కుట్టు మిషన్లు అందజేస్తారని తెలిపారు. సమావేశంలో ఆయన వెంట వంగేపరపు కోటేశ్వరరావు, తిక్కాకొండలు యాదవ్, దేవరశెట్టి బ్రహ్మం, గాజుల చిన్నఆంజనేయులు ఉన్నారు.

మాట్లాడుతున్న మాచర్ల మాజీ మార్కెట్ చైర్మన్ యాగంటి

నాటు సారా అనుమానిత ప్రదేశాలలో తనిఖీలు

తండావాసులతో మాట్లాడుతున్న సీఐ డి వెంకటేశ్వర్లు

ప్రజాశక్తి-ఈపూరు

నాటు సారా తయారు చేసే వ్యక్తులపై చట్టపరమైన చర్యలు ఉంటాయని ఈపూరు ప్రొహిబిషన్, ఎక్సైజ్ సీఐ డి వెంకటేశ్వర్లు అన్నారు. స్టేషన్ పరిధిలోని బొల్లాపల్లి మండలంలో బ్రిడ్జి తండాలో నవోదయం-2 కార్యక్రమం లో భాగంగా ఎక్సైజ్ సీఐ సిబ్బందితో కలిసి సోమవారం తనిఖీలు నిర్వహించారు. అనంతరం తండావాసులతో సీఐ మాట్లాడుతూ సారాయి తయారు, రవాణా చేయడం, కలిగి ఉండటం, సారాయి విక్రయించడం చట్టరీత్యా నేరమన్నారు. పోలీసులకు సహకరించాలని కోరారు.

థీమ్ కార్డులను ప్రదర్శిస్తున్న విద్యార్థులు

డ్యూటీ బాండుపై కృత్యాలు

ప్రజాశక్తి పెదకూరపాడు

పల్నాడు జిల్లా పెదకూరపాడు మండలం 75 త్యాళ్ళూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం దేశ్ అప్నాయెన్ సహయోగ్ ఫౌండేషన్ ద్వారా 6వ తరగతి విద్యార్థులకు "యాక్టిజెన్ క్లబ్" తో సిటిజన్షిప్ అనే థీమ్ లో "డ్యూటీ బాండ్" అనే అంశం గురించి విద్యార్థులతో అనేక కృత్యాలు చేయించారు. ఈ యాక్టివిటీ ద్వారా విద్యార్థులు ఇంట్లోని బాధ్యతలను పంచుకోవడమే కాకుండా సమాజంలో వారి విధులను, బాధ్యతలను కూడా తెలుసుకున్నారు. సమాజంలోని ప్రభుత్వ, ప్రైవేట్ ఆస్తులను కాపాడటం వారి బాధ్యతని, ఈ యాక్టివిటీలో వివిధ కత్యాలు ద్వారా విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఎ.శ్రీనివాస రెడ్డి, పీసీ చైర్మన్ జి. పున్నారావు,ఈ ప్రక్రియ నిర్వహించిన ఉపాధ్యాయులు శ్రీనివాసరావు, సునీత,ఇతర ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ముస్తాబైన శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయం

నేడు బొగ్గరం తిరునాళ్ల

ప్రజాశక్తి-ఈపూరు

మండలంలోని బొగ్గరం గ్రామంలో శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి తిరునాళ్లను నేడు ఘనంగా నిర్వహిస్తున్నట్లు గ్రామస్తులు తెలిపారు. తిరునాళ్లని పురస్కరించుకొని ఆలయాన్ని రంగులతో తీర్చిదిద్దారు. గ్రామ ప్రజలు భారీ విద్యుత్ ప్రభలను నిర్మిస్తున్నట్లు పేర్కొన్నారు. ఆలయం వద్ద అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయనున్నారు. తిరునాళ్లకు వచ్చే భక్తులకు ట్రాఫిక్ ఇబ్బందులు కలగకుండా వినుకొండ రూరల్ సీఐ ప్రభాకర్ రావు ఆధ్వర్యంలో ఎస్సై ఎం ఉమామహేశ్వరరావు పార్కింగ్ స్థలాలను గుర్తించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయనున్నట్లు ఎస్ఐ తెలిపారు.

ప్రతిభ చూపిన విద్యార్థులతో ఉపాధ్యాయులు

ప్రతిభా స్కాలర్‌షిప్‌కు ఎంపికైన ఆదర్శ పాఠశాల విద్యార్థులు

ప్రజాశక్తి - దుర్గి

ఆంధ్రప్రదేశ్ దుర్గి ఆదర్శ పాఠశాలకు చెందిన ఏడుగురు విద్యార్థులు ఎన్‌ఎంఎంఎస్‌లో అర్హత సాధించారని ప్రిన్సి పాల్ పి బాలస్వామి తెలిపారు. సోమవారం ఆయన మాట్లాడుతూ, 2024-2025 సంవత్సరానికి గాను ఎన్ఎంఎంఎస్‌లో జిల్లా, రాష్ట్రస్థాయిలో విద్యార్థులు ముందంజలో ఉన్నారని తెలిపారు. ఒకే పాఠశాల నుండి ఏడుగురు విద్యార్థులు అమరలీల పవన్‌కుమార్, దుర్గెంపూడి జైదీప్, జాడా, వెంకటపవన్, కొదమగుండ్ల నాగశేషాంక్, మకర బోయినఓం అశోక్‌గగన్, చిత్తూలూరినాగజ్యోతి, బట్టు షారోను జాతీయ ప్రతిభ స్కాలర్షిప్‌కు ఎంపిక కావడం గొప్పవిషయమని పేర్కొన్నారు. ఎంపికైన విద్యార్థులకు ఒక్కొక్కరికి సంవత్సరానికి రూ.12వేలు చొప్పున నాలుగు సంవత్సరాల పాటు అందిస్తారని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులను, లెక్కలమాస్టర్ విజయ్‌కుమార్‌ను ప్రిన్సిపాల్ ఉపాధ్యాయ బృందం ప్రత్యేకంగా అభినందించారు.

కరపత్రాలను ఆవిష్కరిస్తున్న ఒడ్డెరలు

ఒడ్డె ఓబన్న విగ్రహ ఆవిష్కరణకు తరలిరావాలి

ప్రజాశక్తి - మాచర్ల :

తొలితరం స్వాతంత్ర్య సమరయోధుడు ఒడ్డె ఓబన్న విగ్రహ ఆవిష్కరణకు తరలిరావాలని విగ్రహ కమిటీ నాయకులు కొమెర అనంతరాములు అన్నారు. కమిటీ నాయకులు మంగళవారం నర్సరావుపేటలో ఒడ్డెర కులస్థులను కలసి ఒడ్డె ఓబన్న విగ్రహ ఆవిష్కరణోత్సవ కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అనంతరాములు మాట్లాడుతూ ఈనెల 16వ తేదీన మాచర్ల పట్టణంలోని కొత్తహాలు సెంటరులో ఓబన్న విగ్రహ ఆవిష్కరణ జరుగుతుందన్నారు. కార్యక్రమానికి ప్రతి ఒక్కరు హాజరు కావాలని కోరారు. కరపత్రాల ఆవిష్కరణలో మాచర్ల పట్టణ టిడిపి అధ్యక్షులు కొమెరా దుర్గారావు, తిరుమలకొండ నరసింహారావు, కొమెర శివ, కొమెర సాంబ, బత్తుల కుమార్ పాల్గొన్నారు.

ఆటో ఢీకొని యువకుడు మృతి

ప్రజాశక్తి-ఈపూరు

గోపీచంద్ (ఫైల్)

ఆటో ఢీకొన్న ప్రమాదంలో యువకుడు మృతి చెందిన సంఘటన మండలంలోని ఎ ముప్పాళ్ళ గ్రామంలో సోమవారం జరిగింది. గ్రామానికి చెందిన పులుకూరి గోపీచంద్ (26) టీవీఎస్ ఎక్సెల్ వాహనంపై పొలం వెళ్లి తిరిగి వస్తుండగా పొనుగోటివారిపాలెం వైపు వెళ్తున్న బొలెరో ఆటో ఢీ కొట్టడంతో తలకు,రెండు కాళ్లకు తీవ్ర గాయాలు కాగా స్థానికులు క్షతగాత్రుడిని ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో చనిపోయాడు.మతుని తండ్రి ఫిర్యాదు మేరకు ఆటో డ్రైవర్ పై కేసు నమోదు చేసినట్లు ఎం ఉమామహేశ్వరరావు తెలిపారు.మతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం వినుకొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

ఆడపిల్లలను చదివిద్దాం - ఆడపిల్లలను రక్షిద్దాం

ప్రజాశక్తి, పెదనందిపాడు: మండలంలోని దక్షిణ బజారు అంగన్వాడి కేంద్రం లో ఆడపిల్లల ను రక్షిద్దాం, ఆడపిల్లలను చదివిద్దాం అనే తల్లులకు అవగాహన కార్యక్రమాన్ని సోమవారం అంగన్వాడి సూపర్వైజర్ వై.రాజ్యలక్ష్మి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆడపిల్లలను మగపిల్లలతో సమానంగా చదివిం చాలని, సమాన హక్కులు కల్పిం చాలని సూచించారు. చిరుధాన్యాల గురించి వాటిలోని పోషక విలువల గురించి వివరిం చారు. కార్యక్రమంలో గ్రామ మహిళా పోలీస్ మానస మాట్లాడుతూ బాల్య వివాహాలను అరికట్టాలని పిలుపు నిచ్చారు. చిన్న వయసులో పెళ్లిళ్లు చేస్తే తల్లి బిడ్డ ఎదుర్కొనే సమస్యల గురించి వివరించారు. కాబట్టి కనీ సం18 సంవత్సరాలు నిండకుండా ఆడపిల్లలకు పెళ్లిళ్లు చేయ కూడదని, చక్కగా చదివించాలని తల్లులకు వివరించారు. చివరగా బాల్య వివాహాలు అరికట్టాలని ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో అంగన్వాడి కార్యకర్తలు, తల్లులు పాల్గొన్నారు.

మురుగు సమస్య పరిష్కారం

కాల్వలో పూడిక తీయించిన అధికారులు

ప్రజాశక్తి వార్తకు స్పందన

ప్రజాశక్తి- తాడేపల్లి

'తాడేపల్లిలో డ్రైనేజీఅస్తవ్యస్తం, నిలిచిన మురుగు–ఆందోళనలో ప్రజలు' శీర్షికన ప్రజాశక్తిలో వచ్చిన వార్త కథనంపై మున్సిపల్ అధికారులు స్పందించారు. డిఈ రాము, ఏఈలు అనూష, పవన్ రైల్వేఅధికారులతో సంప్రదింపులు జరిపారు. కాంట్రాక్టర్ ఆదివారం మట్టితో పూడ్చిన కాలువలో పూడిక తీయించి యధా విధిగా మురుగునీరు పోయే విధంగా చర్యలు చేపట్టారు. ప్రస్తుతం ఉన్న కాలువకు ప్రత్యామ్నాయం గా మరో కాలువ తీసి మురుగునీరు పోయే విధంగా తగు చర్యలు తీసుకోవాలని రైల్వే అధికారులు సూచించారు. దీనికి మున్సిపల్ అధికారులు డిపిఆర్ తయారు చేసి, డిజైన్ కూడా తమరి రూపకల్పన చేయాలని పిడబ్ల్యుడి అధికారికి సూచన చేశారు. వెంటనే స్పందించి మురుగు నీటి సమస్యను పరిష్కరించిన మున్సిపల్ అధికారులకు పలువురు తమ అభినందనలు తెలిపారు.

అబాకస్ పోటీల్లో విజేతలతో ఉపాధ్యాయులు

మంగళగిరి నారాయణ పాఠశాలలో అబాకస్ పోటీలు

ప్రజాశక్తి మంగళగిరి

మంగళగిరి టిప్పర్ల బజార్లో గల నారాయణ పాఠశాలలో సోమవారం అబాకస్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీలో మంగళగిరి, భవానిపురం, మారుతినగర్ విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్కూల్ ప్రిన్సిపల్ ప్రసన్న ఆంజ నేయులు మాట్లాడుతూ ఈ అబాకస్ పోటీ విద్యార్థులకు తక్కువ కాలంలో వేగంగా గణిత గణన చేసేందుకు గణిత నైపుణ్యతను మెరుగు పరిచేందుకు అబాకస్ ప్రయోజన కారిగా నిలుస్తుందని అన్నారు. విద్యార్థులతో గణిత ప్రతిభను పెంపొం దించేందుకు ఇలాంటి పోటీలు ఎంతో సహాయపడతాయని తెలిపారు. విజేతలకు జిఎం విజయ్‌భాస్కర్ రెడ్డి ప్రశంసా పత్రాలను ట్రోఫీలు అందజేశారు. కార్యక్రమంలో ఏజీఎం రమేష్ రెడ్డి, ఆర్అండ్ డిహెడ్ వాణి, ఈ చాంప్స్ కోఆర్డినేటర్ బి మేరీ శ్రావణి, భవానిపురం ప్రిన్సిపల్ సతీష్, మారుతీ నగర్ ప్రిన్సిపల్ హుస్సేన్, వైస్ ప్రిన్సిపల్ స్వాతి, తులసి, స్వాతి, ఏవో శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఐసిడిఎస్ ఆధ్వర్యంలో మహిళ దినోత్సవ వారోత్సవాలు

ప్రజాశక్తి–తెనాలిరూరల్

2025 అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఐసిడిఎస్ ఆధ్వర్యంలో అంగన్వాడి మహిళలు, కిశోర బాలికలకు హక్కులు, సమానత్వం, సాధికారత అంశాలపై వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు సిడిపివో డాక్టర్ ఎం సునీత చెప్పారు. సోమవారం 31వ వార్డులోని అంగన్వాడి కేంద్రాల్లోని లబ్ధిదారులకు, ప్రజలకు బాల్య వివాహాలపై అవగాహన కల్పించారు. ప్రత్యక్షంగా, పరోక్షంగా బాల్యవివహాలను ప్రోత్సహించినవారిపై శాఖపరమైన శిక్షలు తప్పవన్నారు. అనంతరం బాల్య వివాహాలను నిర్మూలిస్తామని సిగ్నేచర్ కాంపెయిన్ నిర్వహించి అంగన్వాడీ కార్యకర్తలతో ప్రతిజ్ఞ చేయించారు. సెక్టార్–2 సూపర్వైజర్ వై.నాగమణి అంగన్వాడి కార్యకర్తలు, శాంత కుమారి, రాహేలు పాల్గొన్నారు.

ఎస్ఎల్ఎం చైతన్య యూపీ స్కూల్ వార్షికోత్సవ వేడుకలు

విద్యాసంస్థల అధినేతను సన్మానిస్తున్న అతిథులు

ప్రజాశక్తి మంగళగిరి

పాత మంగళగిరి ఎస్ ఎల్ ఎం చైతన్య యూపీ స్కూల్ వార్షికోత్సవ వేడుకలు ఆదివారం రాత్రి ఘనంగా జరిగాయి. వేడుకలలో ఏపీ ఎంఎస్ ఐడీసీ చైర్మన్ చిల్లపల్లి శ్రీనివాసరావు, టిటిడి బోర్డు సభ్యురాలు తమ్మిశెట్టి జానకి దేవి, ఎస్ ఎల్ ఎం చైతన్య విద్యాసంస్థల అధినేత ఎస్ బాలకష్ణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా చైర్మన్ చిల్లపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ విద్యార్థులు హిందీ భాషలో చేసిన స్కిట్‌లో ఉపాధ్యాయుల ఔన్నత్యం గురించి పిల్లలు సెల్ఫోన్ వాడకం గురించి తల్లిదండ్రులకు అవగాహన కలిగించడం మంచి పరిణామమని అన్నారు. ఈ విద్యాసంస్థలో విలువలు, సంఘ సేవతో కూడిన అత్యున్నత విద్యనందిస్తు న్నారని అన్నారు. టీటీడీ బోర్డు సభ్యురాలు తమ్మిశెట్టి జానకి దేవి మాట్లాడుతూ విద్యార్థులు ఇంగ్లీష్‌తో పాటు హిందీ తెలుగు భాషలలో ఇచ్చిన ప్రదర్శనలు ఆకట్టుకున్నాయని అన్నారు. పాఠశాల కరస్పాండెంట్ శిందే కృష్ణప్రసాద్, ప్రవీణ్ కుమార్, పాఠశాల ప్రిన్సిపాల్ లక్ష్మి, స్రవంతి, ఎస్ రామ్ చంద్, కె శివరాం పాల్గొన్నారు. అతిథులను ఘనంగా సన్మానించారు.

క్రమశిక్షణతో విద్యను అభ్యసించాలి

కమాండెంట్ నగేష్ బాబు

ప్రజాశక్తి మంగళగిరి

విద్యార్థులు క్రమశిక్షణతో విద్యనభ్యసించి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని మంగళగిరి ఏపీఎస్పీ ఆరో బెటాలియన్ కమాండెంట్, ఈగల్ ఎస్పీ కే నగేష్ బాబు అన్నారు. మంగళగిరి పట్టణంలోని ద్వారకా నగర్ లో గల ఎస్ ఎల్ ఎం చైతన్య హై స్కూల్ వార్షికోత్సవ వేడుకలు ఆదివారం రాత్రి జరిగాయి. ఈ కార్యక్రమానికి హైస్కూల్ కరస్పాండెంట్ ఎస్ బాలకష్ణ అధ్యక్ష వహించారు. నగేష్ బాబు తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ విద్యార్థులు క్రమశిక్షణ మరియు అత్యున్నత విలువలతో కూడిన విద్యనభ్యసించి ఉన్నత స్థాయికి చేరుకున్నప్పుడే జీవితం నిజమైన ఆనందం పొందాలని కోరారు. పాఠశాల విద్యా డిప్యూటీ డైరెక్టర్ కె నారాయణరావు మాట్లాడుతూ తల్లిదండ్రులు బిడ్డలను సక్రమమైన పద్ధతులతో మంచి మార్గంలో పెంచితే వారు అలాగే ఎదుగుతారని అన్నారు. తల్లిదండ్రులు వారి వారి వత్తులలో ఎంత బిజీగా ఉన్నప్పటికీ బిడ్డలు ఎలాంటి ఆలోచనలు కలిగి ఉన్నారో ఎప్పటికప్పుడు గమనిస్తూ టీవీలు సెల్ ఫోన్ లకు దూరంగా ఉంచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మార్కండేయ ఎడ్యుకేషనల్ సొసైటీ అధ్యక్షులు జె బాబు శివప్రసాద్, విశ్రాంత సికె జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ ఎం విజయ మోహన్‌రావు, పంచల సాంబశివరావు, సైదులు, టి నాగేశ్వరరావు, జె వెంకటేశ్వర రావు, జె రాఘవేంద్రరావు, ఎస్ సరళకుమారి, ఎస్ రామ్ చరణ్, సుభాషిని, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. పాఠశాల విద్యార్థులు పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. పలువురు అతిథులను ఘనంగా సత్కరించారు.

మాట్లాడుతున్న కమాండెంట్ కె నగేష్ బాబు

వివేకానంద విద్యాలయంలో జాతీయ సైన్స్ దినోత్సవం

ప్రజాశక్తి మంగళగిరి

జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పుర స్కరించుకొని మంగళగిరి పట్టణంలో వివేకానంద విద్యాలయంలో సోమవారం సైన్స్ ఎగ్జిబిషన్ను ప్రారంభించారు. ఈ సందర్భంగా వివేకానంద విద్యాలయంలో ఏర్పాటు చేసిన సైన్స్ ఎగ్జిబిషన్‌లో విద్యార్థులు చేసిన ప్రాజెక్టు లను స్మార్ట్ సిటీ, డ్యాం, డైజెస్టివ్ సిస్టం, హైడ్రో ఎలక్ట్రి సిటీ, యానిమల్ హాబిటేషన్స్, ఫుడ్ అండ్ న్యూట్రిషన్, వివిధ రకములైన ప్రాజెక్టులు చూసి తల్లిదండ్రులు, స్కూల్ యాజ మాన్యం విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి వారు మాట్లాడుతూ సైన్స్ అనేది మన రోజువారి జీవితంలో కీలకపాత్ర పోషిస్తుంది. సర్ సివి రామన్ చేసిన అపారమైన సేవలకు గుర్తింపుగా జాతీయ సైన్స్ దినోత్సవం ను జరుపుకుంటున్నామని వారు అన్నారు. కార్యక్రమంలో స్కూల్ యాజమాన్యం, తల్లిదండ్రులు విద్యార్థులు పాల్గొన్నారు.

సైన్స్ ఎగ్జిబిషన్

దీక్షల్లో కూర్చున్న సిమెంట్ కార్మికులు

కార్మికుల పట్ల నిర్లక్ష్యము తగదు

ప్రజాశ క్తి- తాడేపల్లి

న్యాయంగా తమకు రావలసిన బకాయిల కోసం శాంతియుతంగా ఆందోళన చేస్తున్న ఎసి సి సిమెంట్ ఫ్యాక్టరీ కార్మికులు పట్ల నిర్లక్ష్యం తగదని యూనియన్ నాయకులు కూరపాటి స్టీవెన్ సూచించారు. కార్మికులు చేస్తున్న దీక్షలు సోమవారం నాటికి 90 రోజులకు చేరుకున్నాయి. దీక్షలో ఎం గురవయ్య, దానయ్య, సాంబయ్య, ఇస్మాయిల్, సుబ్బారావు కూర్చున్నారు. దీక్షలు ప్రారంభించిన స్టీవెన్ మాట్లాడుతూ యాజమాన్యం, పాలక ప్రభుత్వం ఈ సమస్యను వెంటనే పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు. గత ఎన్నికల సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే, ప్రస్తుత మంత్రి నారా లోకేష్ ఇచ్చినా మీ మేరకు కట్టుబడి సమస్య పరిష్కారానికి ముందుకు రావాలని కోరారు. కార్యక్రమంలో ఎస్ కే భాష, వై సుబ్బారావు, ఆశీర్వాదం, ఇజ్రాయిల్, శారద, సార మ్మ, రమాదేవి, టి దుర్గా భవా ని, వేముల లక్ష్మి, రమణ తదితరులు పాల్గొన్నారు.

నేడు ఎస్వీఆర్ షుగర్ హాస్పిటల్లో ఉచిత అవగాహన

ప్రజాశక్తి –గుంటూరు

ప్రపంచ ఉబకాయ (ఒబెసిటీ) దినోత్సవం సందర్భంగా స్థానిక కొత్తపేట, భగత్ సింగ్ సెంటర్, పశువుల ఆసుపత్రి ఎదురుగా ఉన్న ఎస్వీఆర్ షుగర్ హాస్పిటల్ లో ఒబిసిటీ వల్ల షుగర్‌తో బాధపడే వారికి నేడు ఉదయం 10 గంటల నుండి ఉచిత అవగాహన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆసుపత్రి వ్యవస్థాపకులు ప్రముఖ షుగర్ నిపుణులు డాక్టర్ వివి రామకుమార్ తెలియజేశారు. లావుగా ఉండే వ్యక్తులు తీసుకోవలసిన జాగ్రత్తలు గురించి తెలియజేప్పటంతో పాటు, పరీక్షలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. నగరంలోని ఒబెసిటీతో, షుగర్‌తో ఇబ్బందులు పడేవారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

విద్యార్థులకు వాహన చట్టం పై అవగాహన అవసరం

కెఎల్ యు విద్యార్థి సంక్షేమ విభాగం ఇంచార్జి డీన్ డాక్టర్ కెఆర్ఎస్.ప్రసాద్

అవగాహన కల్పిస్తున్న కెఎల్ యు విద్యార్థులు

ప్రజాశక్తి తాడేపల్లి రూరల్ కొత్త మోటారు వాహనాల చట్ట ప్రకారం నిబంధనలు పాటించని పక్షంలో జరిమానాలు చెల్లించాల్సి ఉంటుందని కెఎల్ యూనివర్శిటీ విద్యార్థి విభాగాధిపతి డాక్టర్ కెఆర్ఎస్.ప్రసాద్ వాహనదారులకు సూచించారు. సోమవారం యూనివర్శిటీ సీఎస్ఈ హానర్స్ ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో ఎంటిఎంసీ పరిధిలోని వడ్డేశ్వర్యం హైవేలోని సర్వీసు రోడ్డులో వచ్చే వాహనదారులకు కొత్త మోటారు వాహనాల చట్టం గురించి వాలంటీర్లు అవగాహన కల్పించినట్లు ఆయన పేర్కొన్నారు. రోడ్డు భద్రత పాటించని వారికి కొత్త చట్ట ప్రకారం కట్టాల్సిన జరిమానాల గురించి సీఎస్సీ హానర్ విభాగాధిపతి డాక్టర్ ప్రభాకరరావు అవగాహన కల్పించారు. ఎన్ఎస్ఎస్ ఫీల్డ్ కోఆర్డినేటర్ పి.సురేష్, వాలంటీర్లను యూనివర్శిటీ ఇంఛార్జి వీసీ డాక్టర్ కె.రాజశేఖరరావు, ప్రో వీసీలు డాక్టర్ ఏవీఎస్.ప్రసాద్, డాక్టర్ ఎన్.వెంకట్రామ్, డీన్ డాక్టర్ హబీబుల్లాఖాన్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ పి.శ్రీకాంత్ రెడ్డి తదితరులు అభినందించారు.

తైక్వాండో ఛాంపియన్ షిప్ పోటీల్లో విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి మంగళగిరి

హైదరాబాద్ జిల్లా తైక్వాండో అసోసియేషన్ ఆధ్వర్యంలో కోట్ల విజయభాస్కరరెడ్డి స్టేడియంలో మార్చి 1,2 తేదీల్లో నిర్వహించిన 13వ ఇంటర్ స్కూల్ తైక్వాండో ఛాంపియన్ షిప్ పోటీల్లో మంగళగిరి ఈగల్ మార్షల్ ఆర్ట్స్ క్లబ్ విద్యార్థులు పతకాలు సాధించినట్లు కోచ్ చిల్లపల్లి నరేంద్ర కుమార్ తెలిపారు. సోమవారం మంగళగిరిలో ఆయన మాట్లాడుతూ పోటీల్లో 10మంది క్రీడాకారులు పాల్గొనగా వారిలో సబ్ జూనియర్స్ విభాగంలో కే. నాగ మణికంఠ వెండి పతకం, కాజ గ్రామానికి చెందిన బి. జస్విత, ఎస్.జయశ్రీకర్ రెడ్డి, ఐ.లికితాక్షర్, ఈ. ధీరజ్, యూ. ధనుష్ కుమార్ రజత పతకాలు సాధించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా వీరికి కాజలోని ఈగల్ మార్షల్ ఆర్ట్స్ కార్యాలయంలో మెడల్స్, సర్టిఫికెట్లు ప్రధానం చేశారు. మాస్టర్ నరేంద్ర మాట్లాడుతూ తొలిసారిగా ఛాంపియన్ షిప్ పోటీల్లో పాల్గొని వెండి, రజత పతకాలు సాధించడం సంతోషంగా ఉందన్నారు.

ప్రాంగణ ఎంపికల్లో అభ్యుదయ కళాశాల విద్యార్థినిలు ఎంపిక

ప్రజాశక్తి- గుంటూరు

స్థానిక లక్ష్మీపురంలోని అభ్యుదయ మహిళ కళాశాల విద్యార్థినులు ప్రముఖ సాఫ్ట్వేర్ సంస్థ ఇన్ఫోసిస్ నిర్వహించిన ప్రాంగణ ఎంపికలు ఉద్యోగాలు సాధించారు. వివిధ దశలలో నిర్వహించిన ఎంపిక ప్రక్రియలలో ఆరుగురు విద్యార్థులు ఎంపికయ్యారన్నారు. ఈ సందర్భంగా సోమవారం ఆయా విద్యార్థులను ఆయన కళాశాల డైరెక్టర్ బి.ఎస్. ఆర్. కె. ప్రసాద్, రోహిణి దేవి విద్యార్థినులను అభినందించారు.

ఉద్యోగాలకు ఎంపికైన విద్యార్థులతో కళాశాల సెక్రటరీ, ప్రిన్సిపాల్, అధ్యాపకులు

ప్రాంగణ ఎంపికల్లో టిజెపిఎస్ విద్యార్థులకు ఉద్యోగాలు

ప్రజాశక్తి-గుంటూరు

స్థానిక టిజెపిఎస్ కళాశాల కెరీర్ గైడెన్స్ అండ్ ప్లేస్‌మెంట్ సెల్ ఆధ్వర్యంలో ప్రముఖ సాఫ్ట్‌వేర్ సంస్థ ఫస్ట్ సోర్స్ (బెంగుళూరు) వారు నిర్వహించిన ఉద్యోగ మేళాలో 50 మంది కళాశాల విద్యార్థులు ఎంపికైనట్లు కళాశాల సెక్రెటరీ, కరస్పాండెంట్ కె.వి.బ్రహ్మం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు ఉద్యోగాలు రావాలంటే మంచి నైపుణ్యాలు, భాష మీద పట్టు, మంచి వాక్చాతుర్యం వంటివి ఉండాలన్నారు. ప్రిన్సిపాల్ డాక్టర్ యస్.అనితాదేవి మాట్లాడుతూ ఈ డ్రైవ్‌లో ముందుగా విద్యార్థులకు గ్రూప్‌డిస్కర్షన్, టైప్ రైటింగ్, తర్వాత ఇంటర్వ్యూ ద్వారా ఎంపిక జరిగినట్లు తెలియచేశారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ ఏ.భానుమురళి, కళాశాల ప్లేస్‌మెంట్ అధికారి డాక్టర్ డి.వి.చంద్ర శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

నేడు, రేపు మహిళా ఉద్యోగులకు ఆటలపోటీలు

ప్రజాశక్తి - గుంటూరు

అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని మంగళవారం, బుధవారం స్థానిక ఏపీ ఎన్జీవోహోంలో మహిళా ఉద్యోగులకు ఆటల పోటీలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఏపీ ఎన్జీవో అసోసియేషన్ మహిళా విభాగం జిల్లా చైర్పర్సన్ ఎం రాధారాణి తెలిపారు. సోమవారం ఎన్జీవోహోంలో నిర్వహించిన సమావేశంలో రాధారాణి మాట్లాడుతూ మహిళా ఉద్యోగులలో మనోధైర్యం నింపేందుకు, మానసిక వికాసానికి, పని ఒత్తిడి నుండి ఉపశమనం కోసం ఈ పోటీలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. మొదటి రోజు లెమన్ అండ్ స్పూన్ , మ్యూజికల్ చైర్స్, టగ్ ఆఫ్ వార్, బాల్ అండ్ బాస్కెట్ పోటీలు ఉంటాయన్నారు. రెండవ రోజు డాన్స్, పాటలు, ఒక నిమిషం తెలుగులో మాట్లాడటం, ఫ్యాన్సీ డ్రెస్ పోటీలు ఉంటాయన్నారు. ఈ పోటీలలో జిల్లాలోని అన్ని ప్రభుత్వ శాఖల్లోని మహిళా ఉద్యోగులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. విజేతలకు కు 8న మహిళా దినోత్సవం నాడు బహుమతి ప్రధానం ఉంటుందన్నారు. సమావేశంలో జిల్లా మహిళా సంయుక్త కార్యదర్శి కె.శివజ్యోతి, కో కన్వీనర్ శైలజ, కో చైర్పర్సన్ వి. అంజలి, సిటీ చైర్ పర్సన్ పి.లక్ష్మీప్రసన్న, బి. విజయలక్ష్మి, జైనాబి తదితరులు పాల్గొన్నారు.

జడ్‌పి చైర్‌పర్సన్ కుమార్తె వివాహానికి పలువురు హాజరు

ప్రజాశక్తి-తెనాలిరూరల్

కత్తెర ఇంట్లో పెండ్లి సందడి నెలకొంది. జిల్లాపరిషత్ చైర్పర్సన్ కత్తెర హెనీ క్రిస్టినా, టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కత్తెర సురేష్ దంపతుల కుమార్తె వివాహ వేడుకలు పట్టణంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. సోమవారం చెంచుపేట చావాస్ గ్రాండ్ కళ్యాణమండపంలో జరిగిన వివాహానికి నరసరావుపేట ఎంపి లావు శ్రీకష్ణ దేవరాయలు, వేమూరు ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు, ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి, మాజి ఎమ్మెల్సీ జాంగా కృష్ణమూర్తి తదితర నాయకులు కలసి పెళ్లి శుభాకాంక్షలు తెలియజేసారు. నూతన వధూవరులకు రాష్ట్ర ఐటి శాఖ మంత్రి నారా లోకేష్ వర్తమానం ద్వారా శుభాకాంక్షలు తెలియజేసారు. స్థానిక టిడిపి కార్యాలయానికి పంపించిన పెండ్లికానుకను ఆపార్టీ నేతలు నూతన వధూవరులకు అందజేశారు. కార్యక్రమంలో రాష్ట్ర టిడిపి మైనారిటి అధికార ప్రతినిధి ఖుద్దూస్, కౌన్సిల్లర్లు పసుపులేటి త్రిమూర్తి, ఆడుసుమిల్లి వెంకటేశ్వరావు, దివి అనిత, అత్తోట నాగవేణి, తాడిబోయిన రామయ్య, షేక్ నూర్ ఇస్మాయేల్, కొమరాబత్తిన జయపాల్, దాసరి వీర వసంతారావు రావి చిన్ని తదితరులు పాల్గొన్నారు.

గ్రీన్ కెమిస్ట్రీ ఆవిష్కరణకు పెద్దపీట వేయాలి

విసి ఆచార్య గంగాధరరావు

ప్రజాశక్తి - ఎఎన్‌యు

భవిష్యత్తు అంతా గ్రీన్ ఎనర్జీ పై ఆధారపడి ఉండే అవకాశాలు ఉన్నాయని ఈ క్రమంలో గ్రీన్ కెమిస్ట్రీ కి పెద్దపీట చేయాల్సిన ఆవశ్యకత ఉందని ఇంచార్జి విసి ఆచార్య కే. గంగాధర రావు అన్నారు. విశ్వవిద్యాలయంలోని కెమిస్ట్రీ విభాగం ఆధ్వర్యంలో సోమవారం స్థిరమైన అభివృద్ధి కోసం రసాయన శాస్త్రంలో పురోగతులు అనే అంశంపై రెండు రోజుల యుజిసి జాతీయ సదస్సు ప్రారంభమైంది. ప్రారంభ కార్యక్రమానికి సదస్సు డైరెక్టర్, రసాయన శాస్త్ర విభాగాధిపతి ఆచార్య ఎం. సుబ్బారావు అధ్యక్షత వహించారు .ఈ సందర్భంగా విసీ మాట్లాడుతూ భూమికి ప్రమాదకర పదార్థాలను గ్రీన్ కెమిస్ట్రీ ఉత్పత్తి చేయదన్నారు. ప్లాస్టిక్‌ను బయోడిగ్రేడబుల్ పాలిమర్లచే భర్తీ చేసినట్లయితే నాణ్యమైన జీవనానికి నాంది పలుకు వచ్చునని పేర్కొన్నారు. మనం వాడుకునే ఉత్పత్తులు, ఆహారంగా తీసుకునే ఏ ఉత్పత్తులైన బయోడిగ్రెడబుల్‌గా ఉండాలని సూచించారు. ఇన్చార్జి రిజిస్టర్ ఆచార్య జి. సింహాచలం మాట్లాడుతూ సమాజంలో ప్రస్తుత పరిస్థితుల్లో సుస్థిర అభివృద్ధి ఒక్కటే దేశాభివృద్ధికి మార్గం అని, అది మన బాధ్యతగా పేర్కొన్నారు. మన శరీరంలో జరిగే రసాయన ప్రతి చర్యలలో సమతుల్యతను కాపాడుకోవడానికి సమతుల్య ఆహారం తీసుకోవాలని సూచించారు. సైన్స్ కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య కే.వీరయ్య మాట్లాడుతూ రసాయన శాస్త్రం ఇతర శాస్త్రాలకు కేంద్రం అని వివరించారు. అనంతరం సదస్సు డైరెక్టర్ సుబ్బారావు మాట్లాడుతూ పునరుత్పాదక శక్తి, కార్బన్ క్యాప్చర్, సోలార్ సెల్స్ వినియోగంలో సుస్థిర అభివృద్ధిని వివరించారు. టాంజానియా లోని యూనివర్సిటీ ఆఫ్ దోడోమా ప్రొఫెసర్ ఆచార్య ఎస్ బి నంబూరి మాట్లాడుతూ గ్రీన్ కెమిస్ట్రీలో వివిధ రంగాలలో స్థిరత్వాన్ని సాధించడానికి కంప్యూటేషనల్ శక్తివంతమైన సాధన అని పేర్కొన్నారు. ఇండియన్ కెమికల్ టెక్నాలజీ భువనేశ్వర్ నుండి పాల్గొన్న ప్రొఫెసర్ డి. రాంబాబు, ఐఐసిటి సీనియర్ ప్రిన్సిపల్ సైంటిస్ట్ డాక్టర్ కె .సురేష్ బాబు మాట్లాడుతూ సాంప్రదాయ ఔషధం, మూలిక ఔషధం, ఆహారం, పెస్టిసైడ్స్, సౌందర్య సాధనాలు, ఔషధాలలో సహజ ఉత్పత్తుల యొక్క వినియోగాన్ని వివరించారు. మూలిక ఔషధం యొక్క ప్రమాణీకరణ గురించి తెలిపారు. హైదరాబాదులోని నైపర్ నుంచి పాల్గొన్న శంకరయ్య ,మహాత్మా గాంధీ యూనివర్సిటీ, కొచ్చిన్ కు చెందిన డాక్టర్ డాక్టర్ అనిత సి. కుమార్, సదస్సు కన్వీనర్ ఆచార్య డి. రామచంద్రన్, ఆర్గనైజింగ్ సెక్రటరీ ఆచార్య ఆర్. రమేష్ రాజు, విభాగం అధ్యాపకులు డాక్టర్ కే. బాలమురకృష్ణ ,ఇన్చార్జి ఒఎస్డి ఆచార్య ఆర్వీ ఎస్ఎస్ఎన్ రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

కొత్త థెరపీల అభివృద్ధిలో ఉపయోగం

ప్రజాశక్తి-గుంటూరు

క్రిస్పర్-క్యాస్ 9 సాంకేతికత ద్వారా జీనోమ్‌లో నిర్దిష్ట మార్పులు చేయడం, జన్యుపరమైన రుగ్మతలను సరిదిద్దడం, వ్యవసాయంలో అధిక దిగుబడులు పొందడం, కొత్త థెరపీలను అభివృద్ధి చేయడంలో విస్తృతంగా ఉపయోగపడుతోందని యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్ మాజీ వీసీ ప్రొఫెసర్ అప్పారావు పొదిలి అన్నారు. వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీలోని స్కూల్ ఆఫ్ బయోటెక్నాలజీ అండ్ ఫార్మాస్యూటికల్ సైన్సెస్ విభాగంలోని డిపార్ట్‌మెంట్ ఆఫ్ బయోటెక్నాలజీ, తెలంగాణా రాష్ట్రంలోని యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్‌లోని స్కూల్ ఆఫ్ లైఫ్‌సైన్సెస్ విభాగంలోని డిపార్ట్‌మెంట్ ఆఫ్ ప్లాంట్ సైన్సెస్ సంయుక్త ఆధ్వర్యంలో 'సైన్స్ అకాడమీస్ లెక్చర్ వర్క్‌షాప్ ఆన్ రీసెంట్ ట్రెండ్స్ ఇన్ మోలిక్యులర్ బయోలజీ అండ్ బయోటెక్నాలజీ' అనే అంశంపై రెండ్రోజుల వర్క్‌షాప్‌ను సోమవారం ప్రారంభించారు. ప్రొఫెసర్ అప్పారావు మాట్లాడుతూ ప్లాంట్ మైక్రోబియోమ్ అనేది ఒక మొక్క చుట్టూ, దాని లోపల నివసించే సూక్ష్మజీవుల సమూహమని, ఈ సూక్ష్మజీవులు మొక్కల పెరుగుదల, వ్యాధి నిరోధకత, భూసార వృద్ధికి ఎంతో సహాయపడతాయని వెల్లడించారు. ప్రస్తుత పరిస్థితిలో ప్లాంట్ మైక్రోబియోమ్‌పై పరిశోధనలు విస్తృతంగా జరుగుతున్నాయని, వీటి పారిశ్రామిక, వ్యవసాయ, ఔషధ రంగాల్లో అనేక అనువర్తనాలు ఉన్నాయని పేర్కొన్నారు. అస్పైర్-బయోనెస్ట్ డైరెక్టర్ అండ్ కోఆర్డినేటర్, యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్‌లోని డిపార్ట్‌మెంట్ ఆఫ్ ప్లాంట్ సైన్సెస్ హెడ్ ప్రొఫెసర్ రాజగోపాల్ సుబ్రమణ్యం మాట్లాడుతూ వ్యవసాయం, బయోటెక్నాలజీ, ఆరోగ్య సంరక్షణ, ఔషధ పరిశ్రమ, సంబంధిత రంగాలలో సాంకేతిక పరిజ్ఞానాన్ని అభివృద్ధి చేయడంలో ఆవిష్కర్తలను ప్రోత్సహించాలన్నారు. కార్యక్రమానికి రిసోర్స్ పర్సన్‌గా బెంగళూరులోని ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ సైన్స్ ప్రొఫెసర్ పి.కొండయ్య, యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్ ప్రొఫెసర్, వర్క్‌షాప్ కన్వీనర్ ఆగేపాటి ఎస్.రాఘవేంద్రరావు కార్యక్రమంలో విజ్ఞాన్స్ యూనివర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ ఎంఎస్ రఘునాథన్ పాల్గొన్నారు.

వీసీ, ఇతర అతిథులతో ప్రొఫెసర్ అప్పారావ్

హిందూ ఫార్మసీలో వైద్య పరికరాలపై అవగాహన

ప్రజాశక్తి-గుంటూరు

స్థానిక అమరావతి రోడ్డులోని హిందూ ఫార్మసీ కాలేజిలో ఫార్మసుటికల్ రెగ్యులేటరీ అఫైర్స్ డిపార్టుమెంటు వారు వైద్య పరికరాల తయారీ, నియంత్రణపై అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు కళాశాల చైర్మన్ జూపూడి రంగరాజు అధ్యక్షత వహించి మాట్లాడుతూ విద్యార్థులు ఉద్యోగాలు కల్పించే పారిశ్రామిక వేత్తలుగా ఎదగాలని అన్నారు.ముఖ్య అతిథి, గుజరాత్‌లోని పారిశ్రామిక నగరం వాపిలోని మెరిల్ లైఫ్ సైన్సెస్ ప్రైవేటు లిమిటెడ్ సీనియర్ మేనేజర్ అంజుల్‌జైన్ మాట్లాడుతూ తమ సంస్థలో 2006 నుంచి వివిధ కార్డియో వాస్క్యులర్ డివైసెస్, డయాగ్నొస్టిక్ ఎక్విప్‌మెంట్, ఆర్థోపెడిక్ ఇంప్లాంట్స్, కోవిడ్ పరీక్షలు చేయటానికి ఉపయోగ పడే కిట్స్ లాంటి వైద్య పరికరాలను తయారు చేస్తున్నట్లు వాటి తయారీ విధానం, నాణ్యత పరీక్షలను గురించి విద్యార్థులకు తెలియచేశారు. భవిష్యత్తులో మన జాతీయ వైద్య పరికరాల తయారీ సంస్థలు ఇతర దేశాలకు కూడా ఎగుమతి చేసే అవకాశాలు ఉన్నాయని అన్నారు. ఫార్మసీ పట్టభద్రులకు వైద్య పరికరాల తయారీ, నియంత్రణారంగంలో అనేక ఉపాధి అవకాశాలు వస్తాయని అన్నారు.ఈ సందర్భంగా మెరిల్ లైఫ్ సైన్సెస్ ప్రైవేటు లిమిటెడ్ వారు హిందూ ఫార్మసీ కళాశాలతో అవగాహన ఒప్పందం చేసుకున్నారు.ఈ సందర్భంగా ముఖ్య అతిధిని కళాశాల యాజమాన్యం శాలువా, మెమెంటోతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో కళాశాల కార్యదర్శి డాక్టర్ ఎస్.మధుసూదనరావు, ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.వి.నాగభూషణం, ఫార్మా.డి డైరెక్టర్ డాక్టర్ పి.సీతారామయ్య, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ ఎ.ప్రత్యూష తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న జూపూడి రంగరాజు

గంజాయి అమ్ముతున్న వ్యక్తి అరెస్ట్

మరో ఇద్దరు పరార్

ప్రజాశక్తి- తాడేపల్లి

మీడియాతో మాట్లాడుతున్న సిఐ

తాడేపల్లి పట్టణంలోని సీతానగరం రైల్వే బ్రిడ్జి సమీపంలో గంజాయి అమ్ముతున్న ఓ వ్యక్తిని అదుపులోకి తీసుకున్నారు. మరో ఇద్దరు పోలీసులు కళ్ళు కప్పి పరారయ్యారు. ఈ ఘటనకు సంబంధించి తాడేపల్లి సిఐ బత్తుల కళ్యాణ్ రాజు మీడియాకు వివరాలు వెల్లడించారు. విజయవాడ వన్ టౌన్ విద్యాధరాపురానికి చెందిన గుమ్మడి సాయికుమార్ మరో ఇద్దరు గంజాయి అమ్ముతున్నట్టు సమాచారం రావడంతో తనతో పాటు తమ సిబ్బంది అక్కడికి వెళ్లినట్టు తెలిపారు. ఈ సందర్భంగా సాయికుమార్‌ని అదుపులోకి తీసుకొని అతని వద్దనున్న 1050 గ్రాములు గంజాయిని స్వాధీనం చేసుకుని, సాయికుమార్ అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసినట్లు చెప్పారు. నిందితుడిని కోర్టుకు హాజరు పరచ నున్నట్లు తెలిపారు. ఉండవల్లికి చెందిన మహేష్, విజయవాడకు చెందిన కోటి పారిపోయినట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా సిఐ బత్తు ల కళ్యాణ రాజ్ మాట్లాడుతూ జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ ఆదేశాల మేరకు, మంగళగిరి ఆర్ట్ డిఎస్పి సిహెచ్ మురళీకృష్ణ నేతత్వంలో గంజాయి అమ్మకాలు చేసిన వారిపై కఠిన చర్య లు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. తాడేపల్లి ప్రాంతంలో వీటి అమ్మకాలపై గట్టినిఘా ఏర్పాటు చేసినట్లు సిఐ బత్తుల కళ్యాణ్‌రాజు తెలిపారు.